
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 03, మే 2025 | 16 పేజీలు

## టీం వర్క్‌తోనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక

20 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి

ఖమ్మంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన

9వ పేజీలో...




# నిద్రావస్థలో జీఎస్టీ ఇన్‌కంట్యాక్స్ యంత్రాంగం

కోట్ల రూపాయలు దోచుకుంటున్న యాడ్ ఏజెన్సీలు

విద్యాసంస్థలు పద్మవ్యూహంలో విద్యావ్యవస్థ

గుట్టురట్టుకానున్న బాబాలీలలు

**ఖమ్మం ప్రభాతవార్త :** హైద్రాబాద్ తర్వాత విద్యహబ్‌గా ఖమ్మం ఉందని ప్రచారం చేసుకుంటున్నారు. అదే స్థాయిలో పత్రికలకు పెద్ద ఎత్తున ప్రకటనలు జారీచేస్తూ ఇటు యాడ్ ఏజెన్సీలు అటు విద్యా సంస్థలు విద్యార్థుల జీవితాలతో పైసలాట ఆడుతున్నారు. ఇప్పటివరకు గుట్టుగా ఉన్న యాడ్ ఏజెన్సీల వ్యవహారం కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల బ్యాంకుల లావాదేవిల మాటున త్వరలో బట్టబయలు కానుంది. ఇటు జిఎస్‌టి అధికారులు ఇన్‌కంటాక్స్ యంత్రాంగం ఇప్పటివరకు యాడ్ ఏజెన్సీలు వాటికి వెనుకాల కోట్ల రూపాయల డబ్బుకు బ్లాక్ దందా కొనసాగుతున్న వ్యవహారంపై ఇప్పటి వరకు ఆ దిశగా విచారణ చేయకపోవడం వారి నిద్రావస్థకు నిదర్శనంగా మారింది. పశువుల సంతలో గొర్రెలను, మేకలను అమ్మకాలు కొనుగోలు చేసేందుకు ఒక బ్రోకర్ మాదిరిగా ఖమ్మంలో ఓ యాడ్ ఏజెన్సీఇటు విద్యాసంస్థలకు అటు కొన్ని పత్రికలకు బ్రోకర్ల మాదిరిగా పనిచేస్తూ రెండువైపులా దండుకుంటున్న వ్యవహారం ఖమ్మం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

### - కూపిలాగితే గుట్టురట్టే -

గతంలో ఓ డిపిఆర్ఓ కనుసన్నల్లో ఓ యాడ్ ఏజెన్సీ ఇరువురు కాపుకాసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టారు. సిఐడి అధికారులు విచారణకు వచ్చినట్లే వచ్చి ఆ యాడ్ ఏజెన్సీ చేసిన జిమ్మిక్కులకు నేడు పౌర సంబందాల అధికారులు పికుల లోతున ఇరుక్కపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే భూసేకరణ ప్రకటనల అంశంలో ప్రకటనలు వేయకుండానే తప్పుడు బిల్లులు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నాలు చేశారు. ఇరువురు కూడా ఆనాడు మిలాఖత్ అయి ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ చేసిన వ్యవహారం ఇప్పుడు వెలుగులోకి రాబోతుంది. శుక్రవారం వార్త దినపత్రికలో ప్రధానంగా "యాడ్ ఏజెన్సీల మాయజాలం" అనే కథనానికి జిల్లా యంత్రాంగం దృష్టి

2వ పేజీలో...

## 5 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి

8వ పేజీలో...

## 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:** 2025-26 వన మహోత్సవంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులతో వనమహోత్సవంపై ఐటీడీఏ పీవో రాహుల్ మరియు అటవీశాఖాధికారి కృష్ణగౌడ్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగా

10వ పేజీలో...







## నిద్రావస్థలో జిఎస్‌టి ఇన్‌కంటాక్స్‌యంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రీకరించింది. ఆనాడు ఎన్ని కోట్ల మేరకు లావాదేవిల జరిగాయి వాటి వివరాలను వెలుగులోకి తీస్తున్నట్లు సమాచారం. సిఐడి యంత్రాంగం జిల్లా కలెక్టర్ ఆయా శాఖల ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేస్తే గుట్టు రట్టు కానుంది.

**- పద్మవ్యూహంలో విద్యాసంస్థలు -**

ఖమ్మం కేంద్రంగా కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు గుట్టుగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్నారు. ప్రతిరోజు అడ్మిషన్ల సీజన్‌లో సిమెంట్ బస్తాల డబ్బు సంకన వేసుకొని వెళ్లిపోయేవారు. కానీ ఓ యాడ్ ఏజెన్సీ చేసిన గబ్బు వ్యవహారానికి గుట్టుగా ఉన్న కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబడి ప్రమాదం లేకపోలేదు. విద్యా సంస్థలలో ప్రతి సంవత్సరం ఎంత మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారో వారి వద్ద నుంచి వసూలు చేసే ట్యూషన్ ఫీజులు, పాఠ్యపుస్తకాలు, బెల్టులు, షూలు, యానివర్సిడేలు విద్యార్థుల నుంచి వారి నోర్లు కొట్టి ఇటు డబ్బు రూపేనా డబ్బులు దండుకొని అటు కల్చరల్ ప్రోగ్రాం పేరుతో ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల నెత్తిన 5వేలు పైబడి ఖర్చు చేయిస్తూ రంగుల రంగుల ఎల్ఈడి దయాస్ లైట్ల మధ్య అట్టహసంగా వార్షికోత్సవం చేస్తున్నట్లు ఇచ్చే బిల్డప్ అంత ఇంత కాదు. ప్రతి విద్యా సంవత్సరం నిర్వహించే కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు కాయకష్టం చేసుకొని రక్తమాంసాలు దారపోసి చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. ఎక్కర్షన్ పేర్లతో ఇతర నగరాలకు విద్యార్థులను సొంత బస్సులలో తరలిస్తూ విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. చికెన్ బిర్యాని, మటన్ బిర్యాని అంటూ మళ్ళపెట్టి ఊరు మధ్యకు వెళ్లాక సాంబారు ఇడ్లీ, బోండాలు పెట్టి విద్యార్థుల సొమ్ము జేబులో వేసుకుంటున్నారు. వార్షికోత్సవం పేరుతో భోజనాలు అయ్యే ఖర్చు విద్యార్థుల నుంచి వసూలు చేసి కనీసం వారికి ఒకపూట కూడ అన్నం పెట్టలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. అటువంటి విద్యాసంస్థలు సంతలో ఒక బ్రోకర్ మాదిరిగా ఓ యాడ్ ఏజెన్సీ బ్రోకర్‌ను నమ్మి మిగతా పత్రికలకు సొసైటిలో ఉన్న ప్రజలకు శత్రువులుగా మారిపోతున్నారు. కొందరికే ప్రకటనలు ఇస్తూ మరికొందరి నుంచి పెద్ద ఎత్తున వార్తలు వ్రాయించుకొంటూ అబద్ధాలు చెబుతూ మాయలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఇటు కొన్ని ప్రైవేటట్ విద్యాసంస్థలపై అదే విధంగా యాడ్ ఏజెన్సీలపై పూర్తి స్థాయిలో బ్యాంకు లావాదేవిలపై ఎంతైనా ఉంది. ప్రకటనలు ప్రచురించిన కొన్ని పత్రికల అడ్వటైజ్‌మెంట్ సిబ్బంది కొలతల మాటున నకిలి బిల్లుల అంశంలో దర్యాప్తు చేయాల్సిన అవసరం జిఎస్‌టి అధికారులకు ఇన్‌కంటాక్స్ అధికారులకు ఎంతైనా ఉంది. దీంతో విద్యా సంస్థలు ఈ దపా పద్మవ్యూహంలో చిక్కుకున్నట్లయింది.


**- వినయం విధేతకు సిగ్గేస్తుంది -**

బాబా గారి లీలలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తుండటం దానికి తోడు ఎక్కడ పాడే పాట అక్కడ పాడటం అయ్యగారు అమ్మగారు అంటూ నాలుగు మంచి మాటలు చెప్పి వినయంగా, విధేతగా చేతులు కట్టుకొని నాలుగు రాళ్లు పోగేసుకునేందుకు చేసే హంగామా చూస్తే నిజంగా వినయం, విధేతకు కండు చెవులు ఉంటే సిగ్గుపడేది. పక్కవారి నోరు కొట్టి పది రూపాయలు సంపాదించాలనే వ్యవహారశైలి యాడ్ ఏజెన్సీ వ్యవస్థల్లోనే తీవ్ర చర్చనీయాంశంగా మాట్లాడుకోవాల్సిన పరిస్థితి దారితీసింది. పేరుకు మాత్రం 20శాతం పర్సంటేజ్ పేరుతో డబ్బులు దండుకొనే కార్యంలో భాగంగా కేవలం 20శాతం అంటే వినేవాడికి నామమాత్రంగానే ఉంటుంది. ఒక్క పత్రికకు ఒకరోజు 20లక్షల ఫుల్‌పేజీ యాడ్ వేస్తే దాదాపు 4లక్షలు జేబులో పడినట్లే. అలా 5 పేపర్లకు ఫుల్ పేజీల యాడ్ వేస్తే 20లక్షలు ఒక్క రోజుకు 20లక్షల ఆదాయం ఇంత డబ్బుకు జిఎస్‌టి చెల్లింపులు లేకుండా బిల్లులు లేకుండా పెద్ద ఎత్తున బ్లాక్ మనీ దందా కొనసాగుతుంటే అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉందని చెప్పుకోవాలి. గతంలో ఓ జిఎస్‌టి అధికారి వద్ద ఓ యాడ్ ఏజెన్సీ తన తెలివి తేటలను చూపించబోయి చేతులు కాల్చుకున్న సంఘటన గుర్తుకు తెస్తుంది. విద్యాసంస్థల నిర్వాహకులకు యాడ్ ఏజెన్సీలకు ఉన్న లోపాయికారి ఒప్పందాలు ఇకపై మరింత లోతుగా మిగతా పత్రికలు వెంటపడే అవకాశాలు లేకపోలేదు. కొందరు రింగ్ మాస్టార్లు వ్యవహరిస్తున్న విద్యావ్యాపారాన్ని బట్టబయలు చేసే సమయం దగ్గరలోనే ఉంది. ఓ యాడ్ ఏజెన్సీ పద్మవ్యూహంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇరుక్కోనున్నాయి. ఇప్పటికైనా ఈ తెరచాటు వ్యవహార శైలిపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు ముమ్మరం చేస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# అర్ధరాత్రి పెనుగాలి బీభత్సవం

**-దెబ్బతిన్న వరిపంటలు... రైతుల ఆందోళన**

చెన్నారావుపేట, మే 2, (ప్రభాతవార్త)



చెన్నారావుపేట మండలంలో అర్ధరాత్రి పెనుగాలి బీభత్సవం సృష్టించడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత రెండు మూడు రోజుల నుండి అకాల వర్షాలు వచ్చిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో గురువారం పొద్దంతా ఎండ ప్రతాపం అధికంగానే ఉంది. అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా పెనుగాలులు వీచాయి. ఏం జరుగుతుందో అని తెలియక ముందే గాలివాన బీభత్సవం సృష్టించింది. దీంతో రహదారులపై చెట్లు విరిగిపోయాయి.

**-ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల పాట్లు....**

కాగా మండలంలో ప్రస్తుతం వరికోత పనులు జోరుగా సాగుతున్నాయి. రైతులు వరి ధాన్యాన్ని కల్లాల్లో పోసి అమ్మేందుకు సిద్ధంగా ఉంచారు. రాత్రికి రాత్రే గాలివాన రావడంతో ధాన్యాన్ని కాపాడేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గాలి బీభత్సానికి పరదాలు ఎగిరిపోగా ధాన్యం తడిచిపోయింది. అంతేగాక కోయకుండా పొలంలోనే ఉండిపోయిన వరిపంట నేలకొరిగింది. ఇలా మాటిమాటికి ప్రకృతి ప్రకోపం చేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

# కన్నెర్ర చేసిన ప్రకృతి


**-జిల్లాలో గాలి దుమారం బీభత్సం**

**-నెలమట్టమైన భారీ వృక్షాలు**

**-తెగిపడ్డ విద్యుత్ వైర్లు**

**-విద్యుత్ శాఖకు తప్పని తిప్పలు**

*మహబూబాబాద్ బ్యూరో,మే2,(ప్రభాతవార్త):*





జిల్లాలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో గురువారం వీచిన గాలిబీభత్సం, భారీ వర్షానికి భారీ వృక్షాలు సైతం నెలమట్టమైయ్యాయి. అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి విద్యుత్ అంతరాయం కలుగడంతో జిల్లా మొత్తం అందకారంలో మునిగిపోయింది. జిల్లాలోని మహబూబాబాద్ నుండి భద్రాచలం వైపు వేళ్లే జాతీయ రహదారిపై భారీ వృక్షాలు నెలకూలడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మహబూబాబాద్ శివారు అనంతారం, బంచరాయితండా, చౌళ్లతండా, పెద్దతండా, బయ్యారం ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా జిల్లాలో పలు చోట్ల విద్యుత్ స్థంభాలు నెలకొరగడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో పాటు రాళ్లతో కూడిన వర్షం కురువడంతో చేతికొచ్చిన పంట నెలపాలైందని రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మరోవక్క ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యం తడవడంతో రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో మున్సిపల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై రోడ్డుకు ఇరువైపుల రోడ్డుకు అడ్డంగా పడిఉన్న చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. అదేవిధంగా జిల్లా కేంద్రం నుండి బయ్యారం మండలం వరకు రోడ్డుకు ఇరువైపుల విరిగిపడి ఉన్న చెట్లను సంబంధిత శాఖల అధికారులు తొలగించేలా కృషిచేశారు. అదేవిధంగా మండలంలోని మొట్లతండా గ్రామంలో పిడుగుపాటుకు రెండు గొర్రెలు మృతిచెందాయి. జిల్లాలో మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో మొత్తంగా 279విద్యుత్ స్థంభాలు విరిగిపోవడంతో 33-11కెవి ఫీడర్స్ సుమారుగా 90గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో జిల్లా సి.ఎం.డి ఆదేశాల మేరకు అప్రమత్తమైన మహబూబాబాద్ జిల్లా విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్ చౌరవతో ఆయా గ్రామాలకు విద్యుత్‌ను వేగవంతంగా పునరుద్దరించారు. ఎండను సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో విద్యుత్ అంతరాయంపై చర్యలు తీసుకొని పునరుద్దరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. విద్యుత్‌శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తమై విద్యుత్ మరామత్తు పనుల పునరుద్ధరణలో నిమగ్నమైయ్యారు. ఈ పనుల పునరుద్దరణలో డిఈ విజయ్, పెద్దిరాజం, సునితాదేవిలు పర్యవేక్షించంగా ఇంజనీరింగ్ సిబ్బంది, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# సబ్‌జైలును ఆకస్మిక తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

*జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త :*




జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ శుక్రవారం జిల్లాకేంద్రంలోని సబ్‌జైలును ఆకస్మికంగా తనికి చేశారు. ఈసందర్భంగా జైలులోని వసతులు ఎలా ఉన్నాయి. భోజనం ఎలాఉంది. వారికి ఏమైనా హెల్త్ సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సందర్శించి చెకప్ చేస్తున్నారా, జైలు సిబ్బంది వలన ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని జైలులోని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి ఒక్కరికి న్యాయవాది ఉన్నారా ములకత్‌లు ఉన్నాయా ఏమన్నా ఫిర్యాదులు ఉంటే చెప్పండి అని తెలిపారు. మీ కోసమే పిర్యాదుల బాక్స్ ఉందని, దానిలో లెటర్లు వేయండి అని సూచించారు. అదేవిధంగాబెయిల్ వచ్చి విడుదల కానివారు ఎవరైనా ఉన్నారా, వారి ఆర్థిక స్తోమత గురించి అడిగి తెలుసుకున్నారు. సబ్‌జైల్ సూపరెంట్‌కు బెయిల్ గ్రాంట్ అయి విడుదల కానీ ప్రతి ఒక్కరిని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే ఖైదీలకు చట్టాలపై అవగాహన, ఖైదీల హక్కుల గురించి పూర్తిగా వివరించారు. ఖైదీల హక్కుల గురించి తెలిసే విధంగా జైల్లో, జైలు బయట పోస్టర్లను అంటించాలని జైల్ సూపరెంటెకి సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు సబ్ జైల్ సూపరెంట్ కృష్ణకాంత్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫైనల్ కి చేరిన ఇందిరమ్మ ఇండ్ల జాబితా...

- మండలానికి 677 ఇండ్లు మంజూరు..
- ఎంపిక కానీ లబ్ధిదారులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదు..
- రెండవ దఫాలో అందరికీ ఇండ్లు వస్తాయి...
- ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో పారదర్శకంగానే ఎంపిక చేసాం...
- ఎంపీడీవో బయ్యారపు అశోక్

చంద్రుగొండ ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రక్రియ పూర్తిచేసుకుని శుక్రవారం అధికారులు మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పేర్లను అధికారికంగా ఎంపీడీవో కార్యాలయంలో వెల్లడించినారు ఈ సందర్భంగా ఎంపీడీవో అశోక్ మాట్లాడుతూ. మండలంలోని సుమారు 8000 కి పైగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు లు రాగా అందులోనే అధికారులు పరిశీలనలో. 3714 మంది పేర్లను గుర్తించడం జరిగిందన్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఎంపికలో 736 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా అధికారుల వెరిఫికేషన్ లో 69 మంది అనర్హులను గుర్తించగా. మిగిలిన 677 మంది లబ్ధిదారులను ఫైనల్ చేసి వెల్లడించడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మోడల్ గ్రామపంచాయతీ లో భాగంగా మండలంలోని



బెండలపాడు గ్రామ పంచాయితీ లో 307 ఇండ్లు మంజూరైన విషయము తెలిసిందే ఆ గ్రామపంచాయతీని మినహాయించి 13 గ్రామపంచాయతీలలో అర్హులైన వారిలో నుండి ఎంపిక ..చంద్రుగొండ గ్రామ పంచాయతీలో 723. మంది లో 128 మందికి మంజూరైనాయి అదే విధంగా దామరచర్ల లో. 131 23 మంజూరు గానుగపాడు 13927 మంజూరు గుర్రాయి గూడెం 11121 మంజూరు మద్దుకూరు. 23542 మంజూరు మంగయ్య బంజరు 9420 మంజూరు పోకల గూడెం. 319 56 మంజూరు రావికంపాడు 38067 మంజూరు రేపల్లి వాడ 23542 మంజూరు సీతాయి గూడెం 16535 మంజూరు తుంగారం 22640 మంజూరు తిప్పనపల్లి 732135 మంజూరు వెంకటాయతండ 234 41. ఇండ్లతో ఫైనల్ లిస్ట్ పేర్లు మొత్తం 677 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు మిగిలిన వారికి కూడా రెండవ దఫాలో లేక మూడు సారీ అయినా కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు రావడం జరుగుతుంది అన్నారు ఇప్పుడు రాలేదు అని ఎవ్వరూ ఆందోళన పడవలసిన అవసరం లేదు అధికారులు ఎంపిక చేసిన ఇండ్లు అన్ని దశలవారీగా వస్తాయని తెలిపారు ముఖ్యముగా ఇండ్లు కట్టుకునే వారికి తెలియజేయునది కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నిబంధనల ప్రకారమే ఇండ్లను నిర్మించుకోవాలని సూచించినారు అలా కాదని ఎవరిష్టం వచ్చినట్లు వారు ఇండ్లను నిర్మించుకుంటే బిల్లులు చెల్లింపు సాధ్యం కాదని తెలియజేశారు.

## నేరాలు-దారుణాలు

## మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ట్రాలీ

- మృతి చెందిన యువకుడు
- కేసు నమోదు చేసిన పోలీసులు

కామేపల్లి, మే 2 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో యువకు డు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం కొత్తలిం గాల కోట మైసమ్మ ఆలయం ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ రహదా రిలో శుక్రవారం చోటు చేసు కుంది. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై బి.సాయి కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. తాళ్లగూడెం బ్యాంకు కు వచ్చి తిరిగి ఇంటికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బాసిత్ నగర్ కు చెందిన యు వకుడు అద్దంకి కోటేష్ (25)ను ఎదురుగా వస్తున్న ట్రాలీ అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో తీ వ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన అతనికి కామేపల్లి 108 సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుప త్రికి కోటేష్ ను తరలించగా చికి త్స పొందుతూ మృతి చెందా డు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని తల్లి ఉ ప్పలమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహా నికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ వెల్లడించారు.



## ఐఎన్‌టియుసి నేతపై కత్తితో దాడి..

ఇల్లందు అర్బన్, మే 2, ప్రభాతవార్త:

ఐఎన్‌టియుసి నేత, సింగరేణి ఉద్యోగి కొండూరి చిన్నపై గురువారం రాత్రి వలిపిరెడ్డి సందీప్ కత్తితో దాడి చేసిన ఘటనలో బాధితుని ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగరేణి ఉద్యోగిగా పని చేస్తున్న కొండూరి చిన్న పట్టణంలోని 14వ నెంబర్ బస్తీకి చెందిన తన సహోద్యోగి కొప్పుల కోటయ్య ఇంటికి వెళ్ళాడు. తన ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఉన్న వలిపిరెడ్డి సందీప్ ఇంటిముందు నిలిపారన్నారు. గతం నుండి సందీప్, కోటయ్యకు మధ్య వ్యక్తిగత వివాదాలు ఉండడం వల్ల కోటయ్యపై దాడి చేసే క్రమంలో చిన్న అడ్డురావడంతో మెడ పైభాగంలో తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం బాధితుడు చిన్న ఫిర్యాదు మేరకు 109 బిఎన్ఎస్ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## విద్యుత్ పరికరాలు చోరీ

దమ్మపేట రూరల్, మే 2 ప్రభాతవార్త :

విద్యుత్ సబ్ స్టేషన్ లో 33 కెవి విద్యుత్ సామాగ్రి చోరీకి గురైన సంఘటన మండల పరిధిలోని గండిగులపల్లి విద్యుత్ సబ్స్టేషన్లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. 33 కెవి విద్యుత్ సామాగ్రి గండుగులపల్లి సబ్ స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని వీటి విలువ సుమారు రూ : 40000 ఉంటుందని ఏ ఈ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గుండెపోటుతో ఫోటోగ్రాఫర్ మృతి

మణుగూరు, ప్రభాతవార్త, మే 02 :



మణుగూరు మండలం పీవీకాలనీకి చెందిన ఫోటోగ్రాఫర్ కొర్రా భరత్‌కుమార్(54) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. గత 30 సంవత్సరాలుగా ఫోటోస్టూడియో, కంప్యూటర్ సెంటర్ షాప్ నడుపుకుంటూ జీవిస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఛాతిలో నొప్పిరావడంతో కుటుంబసభ్యులు భద్రాచలం తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పలు రాజకీయపార్టీల నాయకులు, కార్మికసంఘాల నేతలు ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా కార్మికసంఘాల నాయకులు వై.రాంగోపాల్, రామనర్సయ్య, వి.కృష్ణంరాజు, గట్టయ్య, వి.వెంకటరత్నం, నాగెల్లి వెంకట్, కొడిపల్లి శ్రీలత, రమేష్, భూక్యా కిషన్, వి.ప్రభాకర్‌రావు, శివాజీ, ఆంగోత్ మంగీలాల్, నాసర్‌పాషా, సుదర్శన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఐదు గేదెల మృతి

- మూడు లక్షలకుపైగా నష్టం
- విలపిస్తున్న బాధితుడు

కారేపల్లి మే 2 ప్రభాతవార్త :



సింగరేణి మండలం పరిధిలో గల బొక్కల తండా గ్రామ సమీపంలో విద్యాదాఘాతంతో ఐదు బర్రెలు మృతిచెందాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బొక్కల తండా గ్రామానికి చెందిన హాథీరాం కు సంబంధించి 5 గేదెలు శుక్రవారం మేత కోసం తన చేనులో వదిలిపెట్టారు అయితే ఈనెల 31 తేదీన వీచిన ఈదురుగాలులకు హాతీరామ్ పంటచేలు వద్ద ఆరు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో కరెంటు వైర్లు నేలపై పడిపోయాయి. ప్రమాదం పొంచి ఉండటంతో విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. దీంతో ఆ లైన్లో కరెంటు సరఫరా నిలిపివేస్తామని సంబంధిత సిబ్బంది చెప్పినట్లు తెలిపారు. అయితే ఉదయం గేదలు మేత కోసం వెళ్లడం తో కింద పడిపోయిన విద్యుత్ వైర్లకు కరెంటు పసర్పర కావడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాయి. సమాచారం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించారు. తమకు మూడు లక్షల పైగా నష్టం వాటిల్లిందని విద్యుత్ శాఖ తమకు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు.

## కాపర్ వైరు తరలిస్తున్న వాహనం పట్టివేత

కారేపల్లి మే 2 ప్రభాతవార్త :

ఇల్లందు కు చెందిన వ్యక్తి బోలేరో వాహనంలో కాఫర్ తరలిస్తుండగా కారేపల్లి పోలీసులు లో పట్టుకున్నారు. ఇటీవల ఉసిరికాయలపల్లి సోలార్ ప్లాంట్లో కాఫర్ వైరు చోరీ జరిగింది. ఈక్రమంలో చోరీకి గురైన కాపర్ వైరును ఖమ్మం తరలిస్తున్నారనే సమాచారంతో కారేపల్లి పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి విచారణ చేస్తున్న ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.

## విద్యుదాఘాతంతో 4 పాడి గేదెల మృతి

ప్రభాతవార్త ముదిగొండ :



ముదిగొండ మండల పరిధిలోని ధనియాలగూడెంలో శుక్రవారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో చెరుకుపల్లి వీరస్వామి,చెరుకుపల్లి మైసమ్మ వారి కుటుంబానికి చెందిన 4 పాడి గేదెలు మృతి చెందాయని,సుమారుగా 4,50,000/ రూపాయలు నష్టం వాటిల్లిందని,ప్రభుత్వం తమకు పరిహారం అందించాలని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## పేకాటరాయుళ్లను అదుపులో తీసుకున్న పోలీసులు



మధిర మే 2 ప్రభాతవార్త :

మండల పరిధిలోని వంగవీడు గ్రామ శివారులోని చెరువుల ప్రాంతంలో పేకాడుతున్న ఇరువురిని శుక్రవారం రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వంగవీడు గ్రామ శివారులో పేకాడుతున్న పేకాట స్థావరాలపై ఎస్సై లక్ష్మీ భార్గవి తమ సిబ్బంది కోట ధర్మ, శంకర్ లతో కలిసి దాడి నిర్వహించగా పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారైనట్లు ఎస్సై తెలిపారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్, ఒక మొబైల్, రూ. 1200 నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# అర్హులైన గిరిజన యువతీ యువకుల జాబితా పకడ్బందీగా రూపొందించాలి

**-ఐటీడీఏ పీవో రాహుల్**





బూర్గంపహాడ్ ,మే 3,ప్రభాతవార్త: రాజీవ్ యువ వికాసం పథకం కొరకు నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బూర్గం పహాడ్ మండల పరిధిలోని వేపలగడ్డ, నకిరేపేట గ్రామాలలోని గ్రామ పంచాయతీలలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా గిరిజన నిరుద్యోగుల దరఖాస్తులను చాలా క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి తప్పనిసరిగా రుణాలు అందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లా స్థాయి కమిటీకి జాబితలు అందించాలని ఆదేశించారు. బ్యాంకర్ల సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పుస్తకం, సదరం సర్టిఫికెట్ ఇతర ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. జనాభా ప్రాతిపదిక కలిగిన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, ఒకే గ్రామంలో ఒక యూనిట్కు ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, వ్యవసాయ సంబంధిత యూనిట్ల స్థాపనకు ప్రజలకు అవగాహన కల్పించాలని, చేపల పెంపకం యూనిట్లను ఈ పథకం ద్వారా స్థాపించడం ద్వారా వారి యొక్క ఆర్థిక పురోగతి ఉంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా పాడి పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమాల్ రెడ్డి, ఎస్ ఓ భాస్కర్, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, ఎంపీఓ బాలయ్య, వేపల గడ్డ పంచాయతీ కార్యదర్శి బిందు, నకిరి పేట పంచాయతీ కార్యదర్శి రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గద్దె దించడమే నేడు కార్మిక వర్గం లక్ష్యం

**-ప్రజా కళలే ఆయుధంగా పాలకుల విధానాలు ఎండగట్టాలి**
**-సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్**
**-మే డే సందర్భంగా ప్రజా కళాకారుల ఆటపాట**




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ప్రపంచ కార్మిక దినోత్సవం"మే డే" సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్రజా కళాకారుల ఆటపాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆటపాట కార్యక్రమం ప్రారంభ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజా కళారూపాల ద్వారా ఎండగట్టాలని అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగం, సమస్త ప్రజల హక్కులపై దాడి పెరిగిందని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ వర్గాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తోందని విమర్శించారు. సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తుందని అన్నారు. ఇది అన్యాయం అని ప్రశ్నించిన వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలుకు పంపుతోందని విమర్శించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ దేశభక్తి ముసుగులో భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు పొందుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖునిచేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని రాజ్యాంగాన్ని నీరుకార్చి ఆ స్థానంలో మనువాదాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. సాంస్కృతిక రంగంలో వర్గ పోరాటం చేయడం ద్వారా బిజెపి దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ ల మతోన్మాద చర్యలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రజా కళలే ఆయుధంగా కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు. ప్రజానాట్య మండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ఐ వి, పూర్వ ప్రజానాట్యమండలి నాయకులు దేగల మాధవరావు, గడ్డం సుధాకర్, సింగు కోటేశ్వరరావు, బందెల చంటిల సారధ్యంలో ప్రదర్శించిన కళారూపాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఆటపాట కార్యక్రమం నిర్వహణ భద్రాచలం పట్టణ నాయకులు గడ్డం స్వామి, డి సీతాలక్ష్మి, ఏజే గౌతమి లు నిర్వహణ బాధ్యత చూశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి ఉపాధ్యక్షులు ఎం.బి.నర్సా రెడ్డి, పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు పట్టణ నాయకులు పి .సంతోష్ కుమార్, అజయ్ కుమార్,ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి, ఉస్తేలా జ్యోతి, జీవనజ్యోతి, డి .కనక శ్రీ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్. భూపేంద్ర, రవీంద్ర గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీఆత్మారామచంద్రస్వామి వారి తిరుకళ్యాణమహోత్సవం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. స్వామి వారి కళ్యాణం సందర్భంగా గురువారం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, అభిషేకములు, అర్చనలు, మూలవరులకు కళ్యాణం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి అభిజిత్ లఘ్నంలో శ్రీఆత్మారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భద్రాచలం దేవాలయ అర్చకుడు పొడిచేటి శ్రీనివాస రామానుజచార్యులు శిష్యబృందం, ఆలయ అర్చకుడు కొంపెల్లి సత్యనారాయణ మూర్తి, వేదమంత్రోచ్చరణల నడుమ కళ్యాణ క్రతు వును నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆత్మారాముని దేవాలయానికి వచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. కళ్యాణం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకుని వెళ్ళగా భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్కుమార్, ఈవో సుదర్శన్, పలువురు దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఆదిశంకరాచార్యులు జయంతి వేడుకలు



సారపాక ,మే 3,ప్రభాతవార్త: శ్రీ శ్రీ ఆది శంకర చారిని జయంతి వేడుకలు సారపాక సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి, ధర్మ జాగరణ సమితి, సాకేతపూరి, హిందూ ఐక్యవేదిక ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సారపాక ప్రధాన కూడలిలో ఉచితంగా వెయ్యి మందికి మజ్జిగ పంపిణీ చేశారు. శంకరాచార్యులు గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు ఎంవి సుబ్రమణ్యం, గోవర్ధన్, గోపి, కిషోర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.




# స్వర్ణ సింహాసనమునకు రూ.75 వేల విరాళం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి రూ.75 వేల విరాళంగా సమకూరాయి. హైదరాబాదులో ఉంటున్న గుండా వెంకటేశ్వర్లు సాయి స్వాతి, బోడకుంట శ్రీనివాస్ మాధురి, ప్రశాంత్ కుమార్, సాయి శృతి ముగ్గురు కలిపి ఒకరి చేతుల మీదుగా రూ.75 వేల విరాళాన్ని అందజేశారు. దాతలను ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఇటీవల పలు ఆరోగ్య సమస్యల కారణంలో ఆసుపత్రులలో చికిత్స పొంది సీఎం సహాయ నిధి కింద ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. వెంకటాపురంకు చెందిన సోమచంద్రశేకర్కు రూ.16వేలు, రాజేంద్రప్రసాద్ రూ.36వేలు, వాజేడు మండలంకు చెందిన ఆదిలక్ష్మి రూ.7వేలు, చర్లకు చెందిన తాటి వెంకటేశ్వర్లుకు రూ.22వేలు, భద్రాచలంకు చెందిన పవన్కు రూ.36వేలు, లక్ష్మికు రూ.60వేలు, వెంకటాపురంకు చెందిన జాడి సుందరయ్యకు రూ.35వేల విలువ గల చెక్కులు మంజూరు అయ్యాయని, వాటిని లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేయడం జరిగిందని, ప్రజలకు ఆపత్కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు , మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయండి

**-మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇచ్చిన ఆదివాసి జేఏసీ బృందం**



చర్ల, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రం లో పంచాయతి రాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క క్యాంప్ కార్యాలయంలో ఆదివాసీ జేఏసీ బృందం శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ... భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల మంజూరు చేయాలనే డిమాండ్తో గత కొంత కాలం నుండి భద్రాచలం కేంద్రంగా ఉద్యమాలు కొనసాగిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఇంజనీరింగ్ మెడికల్ డిగ్రీ కళాశాలలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో న్యాయవిద్య వైపు ముందుకు సాగాలంటే ఏజెన్సీకి కేంద్ర బిందువైన భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషిచేసి పేద విద్యార్థులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ ... ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మంత్రి సీతక్కను కలిసిన వారిలో ఆదివాసి ప్రజా సంఘాల జాతీయ సమన్వయ కమిటీ జేఏసీ కన్వీనర్ చందా లింగయ్య దొర, వట్టం ఉపేందర్, రమణాల లక్ష్మయ్య, వజ్జ నరసరావు పాల్గొన్నారు.

# జాతీయ యంగ్ ఇండియన్ సేవా పురస్కార ప్రధానోత్సవం

**- ఇంటికో రక్త దాతలను తయారు చేయడం లక్ష్యం**

**- రక్తదాతలే అసలైన ప్రాణదాతలు: అశోక్ రెడ్డి, ఐఏఎస్**

**కొత్తగూడెం, మే 2 – ప్రభాతవార్త:**




జాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ సేవ పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమం హైద్రాబాద్ నాంపల్లి నెహ్రూ ఆడిటోరియంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె.బి. బాలు అధ్యక్షతన ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాల రక్త దాతలు యుంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు, ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె.బి.బాలు ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో రక్త దాతలకు, 500 కంటే పైగా బ్లడ్ డొనేషన్ చేసిన వారికి, అత్యంత అరుదైన బాంబే బ్లడ్ గ్రూప్ దాతలకు, వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నా వారికి యంగ్ ఇండియన్ సేవ పురస్కారం అందజేయాలని కమిటి తీర్మానం ప్రకారం పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. రక్తం అడగడమే కాదు ఇవ్వడం కూడా నేర్చుకోవాలి. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని నటించిన సినిమా స్టాలిన్‌లో ఇచ్చిన ఓ మెసేజ్ ను ఈ రక్త దాన ఉద్యమంలో బ్లడ్ కావాలని అడిగే వారితో వారి సైడ్ ఏ బ్లడ్ గ్రూప్ అయినా సరే ముగ్గురు రక్త దాతలను పరిచయం చేయాలని, ఇంటికో రక్త దాతలను తయారు చేయడం మా లక్ష్యమనిఆయన అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో నలుమూలల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ప్రమాదాలు సంభవించిన వారికి రక్తదానం అందించాలి, అందరిలో చిరునవ్వును చూడాలని తపనతో జె బి బాలు.. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ప్రపంచంలో మానవుడు అన్నింటిని సాధించాడు కాని రక్తం



సులువుగా తయారు చేయలేక పోయాడు. క్లబ్ సభ్యులు అందరికి ప్రాణదాతలు అవ్వడం అనేది ప్రశంసించ దగ్గ విషయమని అన్నారు. ద మిషన్ ఫౌండర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ.. అందరికి ఆదర్శం ఈ బ్లడ్ డోనర్స్ క్లబ్ అని కొనియాడారు. మేము కూడా కొందరికి ఉపాధి కల్పించి నిరుద్యోగుల్లో ఆనందాన్ని నింపామని అన్నారు. క్లబ్ చీఫ్ అడ్వైజర్ టి జి ఓ స్ అధ్యక్షులు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ... బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా రక్త గ్రహీతలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. కొల్లి పాండేషన్ ఫౌండర్ కల్పన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నామని అన్నారు. జె బి బాలు గారితో అనుబంధం ఆనందంగా ఉందని అన్నారు. వివిధ రంగాలలో జాతీయ స్థాయిలో "యంగ్ ఇండియన్ సేవ పురస్కారం" జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఎఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ఎన్నిక పురస్కార గ్రహీత లకు సన్మానించి యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డ్స్ అందజేసారు. కే.సహస్ర చేసిన భక్తి సంగీత నృత్యం అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి ఐఎఎస్, ద మిషన్ ఫౌండర్, సి ఐ ఏడుకొండలు, టి జి ఓ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కొల్లి పాండేషన్ కల్పన, రజిత, వెంకట రెడ్డి, టి వి 9 హైదరాబాద్ కార్పండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి ఆదిత్య శ్రీరామ్, నరేష్, ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్, మహేందర్ రెడ్డి, గోపరాజు శ్రీనివాస్, హనుమాన్ జిమ్ బ్లడ్ క్లబ్ ఫౌండర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంటలు నిర్మించాలి

**- ఎంఈవో ప్రభుదయాళ్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 2 – ప్రభాతవార్త:**




కొత్తగూడెం మండల సకల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశం నేడు మండల రిసోర్స్ కేంద్రంలో నిర్వహించబడింది. మండలం ఈసారి పదవ తరగతి పరీక్షలకు 783 మంది విద్యార్థులు హాజరుకాగా 693 మంది ఉత్తీర్ణత సాధించడంలో 89 ఉత్తమ ఫలితాలను నమోదు చేసినందున హెచ్ఎం మరియు ఉపాధ్యాయ బృందం నకు ఎంఈఓ డాక్టర్ ఎం ప్రభుదయాల్ అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల ప్రకారం ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత ఈనెల 10లోపు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వర్షపునీరు వృధా కాకుండా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కనుక విధిగ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలో గల సకల ప్రభుత్వ పాఠశాలలకు గత నెల పదవ తేదీ ఏకరూప దుస్తుల క్లాత్ వచ్చిన వెంటనే స్వయం సహాయక బృందాలకు ఇచ్చినట్లు, అట్టి కుట్టు పనిలో పరిస్థితులను గమనించారన్నారు. 5వ, తేదీ సోమవారం నుండి ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి 11 వరకు సమ్మర్ క్యాంప్ లు నిర్వహించనున్న మేర అందరూ విద్యార్థులు హాజరగునట్లు చూడాలన్నారు. పాఠశాలలో నమోదు పెంచేలా తగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. వృక్ష సంపద పెంపునకు జిల్లా కలెక్టర్ సూచించిన అంశాలను పాటించాలన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో హెచ్ఎంలు, సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులకు న్యాయమూర్తుల సంతాపం...

**- ఉగ్రవాదదాడి హేయమైన చర్య : జిల్లా జడ్జి వసంత్ పాటిల్**

**కొత్తగూడెం లీగల్, మే 2 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన బార్ అసోసియేషన్ లైబ్రరీ హల్ లో ఏర్పాటు చేసిన నూతన న్యాయమూర్తుల పరిచయ కార్యక్రమంలో జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తు పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులకు సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రోండు నిమిషాలపాటు న్యాయముర్తులు, న్యాయవాదులు పాటు మోనం పాటించి ఉగ్రవాదుల చేతిలో అమరులైన మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. అనంతరం నూతనంగా భాథ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వసంత్ పాటిల్, మొదటి అదనపు జిల్లా జడ్జి యస్.సరిత, సినియర్ సివిల్ జడ్జి కే.కీరణ్ కూమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్, జూనియర్ సివిల్ జడ్జి ఏ.సుచరిత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే.సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రవి కూమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జే.గోపి కృష్ణ, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కాసాని




రమేష్, చిన్ని కృష్ణ, ఉప్పు అరుణ్, మాలోత్ ప్రసాద్, సినియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశ రక్షణార్ధం

**కొత్తగూడెం టౌన్, మే 2 – ప్రభాతవార్త:**



బ్రహ్మశ్రీ కొండవీటి దత్తాత్రేయశర్మ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతినగర్ శివాలయంలో గత మూడు రోజులనుండి నిర్వహిస్తున్న శ్రీ సర్వరక్షాకర యాగంలో భాగంగా నేడు శత్రునాశక హోమం యుద్ధ విజయంకర హోమం పూర్ణహుతి హోమం నిర్వహించారు. ఈ యాగంలో ఆలయ వ్యవస్థాపకులు మేరెడ్డి జనార్ధన రెడ్డి, మద్దినేని వెంకటేస్వర్లు. పొత్తూరి రాఘవరావు. చింతకుంట్ల ప్రసాద్. ఇల్లా నగేష్. మహిళా భక్త సమాజం. హైమావతి బి.పుష్పలత, వానర సేన సభ్యులు. హనుమాన్ సేన సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు భక్తులు పాల్గొని భారతదేశ రక్షనార్ధం పూజలు చేసి భారత సైనికులు ఆరోగ్యంతో ఉత్సాహంతో ఉండాలని ఉగ్రవాదులపై వారికి మద్దతుగా వున్నవారిపై చేయు యుద్ధంలో భారతదేశం విజయం సాధించలని శివాలయంలో అందరూ పూజ హోమాలు చేశారు.

# ఎన్నికల వాగ్దానాలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- సన్నబియ్యం భోజనం చేసిన కోనేరు చిన్ని**

**కొత్తగూడెం, మే 2 – ప్రభాతవార్త:**

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అమలుచేస్తున్న పేదలకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సుజాతనగర్ మండలం గరీబ్‌పేట గ్రామ పంచాయతీలోని లక్ష్మీపురంతండాలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు వారితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ సన్నబియ్యంతో భోజనం చేశారు. పేదవారికి ఉచిత కరంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500కే గ్యాస్, రైతు రుణమాఫీ, రైతు బంధు, రైతులకు సన్నబియ్యం కి బోనస్, సహ్ అనేక సంక్షేమ పధకాలను రేవంత్ సర్కార్ అందచేస్తున్న దని కోనేరు అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు పేద ప్రజలకు అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు సుజాతనగర్ మండలం



కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపూడి శేఖర్, కోనేరు నాగేశ్వరావు, రావి రాంబాబు, భూక్యా శ్రీనివాస్, మారుతీ వెంకన్న, గుగులోత్ లక్ష్మణ్ నాయక్, వి. శ్రీను, శోభన్ కుమార్, ఇస్లావత్ హరి, డి.శ్రీను, వీ మురళి, కుమార్, రాజీ వసంత, విజయ, రోజ, జాన్సి, శారదా పాల్గొన్నారు.

# ఖమ్మం ఓపెన్ టెన్నిస్ క్రీడల్లో రాణించిన పాల్వంచ టెన్నిస్ సీనియర్ క్రీడాకారులు

**పాల్వంచ, మే 2 – ప్రభాతవార్త:**

మార్చి 26 , 27 తేదీలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన ఓపెన్ టెన్నిస్ క్రీడల్లో పాల్వంచకు చెంది నఅన్నం వెంకటేశ్వర టీం (60) లో రన్నర్ గా మరియు సతీష్ ,కృష్ణారావు (అండర్ 40) రన్నర్లుగా నిలిచినారు. ఈ సందర్భంగా పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పాల్వంచ మరియు కొత్తగూడెం లకు టెన్నిస్ గ్రౌండ్ లను అందించిన కలెక్టర్ అనుదీప్‌ను గుర్తుతెచ్చుకోవడం జరిగింది. ఆణిముత్యాలు లాంటి మరెందరో టెన్నిస్ క్రీడాకారులను తయారు చేస్తామంటూ తెలిపారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ పాల్వంచ (ఏటీపి)ను ముందుకు తీసుకువెళ్తామని అండర్ 8,10,12,14 లలో మంచి క్రీడాకారులను వెలికి తీస్తామని, సమ్మర్ క్యాంప్ డిస్ట్రిక్ట్ కోచ్‌గా డానియల్ రాంబాబును కూడా నూతనంగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పిల్లలు క్రీడల్లో రాణించాలంటే వారికి శారీరకంగా దృఢంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా ధైర్యంగా ఉండాలని తెలిపారు. పిల్లలకు ప్రతిరోజు సాయంత్రం కోచింగ్ లో భాగంగా శారీరక వ్యాయామాలతో పాటు మంచి నైపుణ్యతను నేర్పుతూ తన యొక్క నిస్వార్థ సేవలు అందిస్తున్న ఆర్ఐ కృష్ణారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన విధులతో ఎంతో బిజీగా ఉంటున్నా ఈ రోజుల్లో కూడా పిల్లల కోసం తన యొక్క విలువైన సమయాన్ని కేటాయిస్తూ ప్రతి ఒక్క పిల్లలు ముందుకు వెళ్లాలని



కోరుకుంటున్న ఆర్ఐ కృష్ణారావు వారి కుటుంబానికి ఎప్పుడు మంచి జరగాలని సభాముఖంగా తెలపడం జరిగింది. ఆర్ఐ కృష్ణారావు టెన్నిస్ క్రీడ పట్ల తనకున్న అనుభవాన్ని పిల్లలకు నేర్పుతూ అతి తక్కువ కాలంలోనే తాను నేర్చుకొని రన్నర్స్ గా నిలవడం పిల్లలకు స్ఫూర్తిదాయకమని, రన్నర్స్ గా నిలిచిన వారిని మా అసోసియేషన్ ద్వారా సన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ సుకృత, పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ భాస్కర్,కోశాధికారి కబీర్దాస్, వంశీ లతోపాటుగా అతిథులు పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, ఆర్ ఐ డీఎస్పి, బెటాలియన్ డిఎస్పి, పాల్వంచ పట్టణ సీఐ సతీష్, ఎస్ పి ఎఫ్ సి ఐ,నవభారత్ సీనియర్ క్రీడాకారులు వాసు, రాజ్ కుమార్, అశోక్, డాక్టర్ నరేందర్ రెడ్డి, ప్రణయ్, మనోజ్, విగ్నేష్, జూనియర్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న జీ.వో 76 పట్టాలను వెంటనే అర్హులకు అందజేయాలి..

## - గ్రామసభల్లో పేర్లు చదివిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికీ కేటాయించాలి ..

## - రేషన్ కార్డుల జారీలో జాప్యం లేకుండా చూడాలి ..

## - కమిషనర్, తహసీల్దార్లను కలిసిన మాజీ కౌన్సిలర్లు

**కొత్తగూడెం టౌన్, మే 2 – ప్రభాతవార్త:**

జీవో నెం.76ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఎలక్షన్ కోడ్ మూలంగా పెండింగ్‌లో ఉన్న జీ.వో 76 పట్టాలను వెంటనే అర్హులకు అందజేయాలని మాజీ కౌన్సిలర్లు అధికారులను కోరారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లను కలిసి వినతి పత్రాలు అందించారు. 36 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో పేర్లు చదివిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులందరికీ మొదటి విడతలోనే వచ్చే విధంగా చూడాలని, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల జారీలో జాప్యం లేకుండా చూడాలని, వీధి కుక్కలు, కోతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని, వేసవి కాలం దృష్ట్యా పారిశుధ్య కార్మికుల పనివేళల్లో మార్పులు చేయడంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న పారిశుధ్య, ట్రాలీ డ్రైవర్ల జీతాలను వెంటనే విడుదల చేయాలని, అభివృద్ధి పేరుట మున్సిపాలిటీ జరుగుతున్న జాప్యంపై తగు చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీకోరారు. కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, కొత్తగూడెం తాహశీల్దార్ల పుల్లయ్యకు కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగూడెం మున్సిపాలిటీకి డీఎంఎఫ్ నిధుల కింద మంజూరైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అన్ని వార్డుల్లో శంకుస్థాపనలు సైతం పూర్తయ్యాయని, కానీ



2,6,35 వార్డుల్లో సింగరేణి అనుమతి తీసుకోకపోవడం మూలంగా కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించలేదని, వెంటనే సింగరేణి అనుమతి తీసుకుని వాటిని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. 1985 నుంచి 2023 వరకు ఇంటి నెంబర్లు కలిగి ఉన్నవారికి ఎల్ఆర్ఎస్ ఫీజు లేకుండా అధికారులు అనుమతులు ఇవ్వడం జరిగిందని, ఈ సమస్యను పరిశీలించి జీవో నెం.76, 373 ప్రకారం పట్టాలు పొందిన వారికి ఎస్ఆర్ఎస్ ఫీజు లేకుండా అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డుల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులందరికీ ఇండ్లు కేటాయించాలని తెలిపారు. కొత్తగూడెం మున్సిపార్టీ పరిధిలో విపరీతంగా వీధికుక్కలు, కోతలు సమస్య ఉందని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని పారిశుధ్య కార్మికులకు వడబ్బుకు గురికాకుండా పనివేళల్లో మార్పులు చేయాలని, పారిశుధ్య కార్మికులకు, ట్రాలీ డ్రైవర్లకు పెండిరగ్ జీతాలను ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణుగోపాల్, ప్రసాద్, రుక్మాంగదర్ బండారి తదితరులు పాల్గొన్నారు.

# ఈఈ సెల్ ఇంచార్జ్‌గా భాధ్యతలు చేపట్టిన ఏజేఎం మురళీధర్ రావు

**కొత్తగూడెం, మే 2 – ప్రభాతవార్త:**




ఈఎస్ఐసి సంస్థకు అడిషనల్ కమిషనర్‌గా డెప్యుటేషన్ వెళ్ళి తిరిగి సింగరేణి సంస్థలో బాధ్యతలు చేపట్టిన అనంతరం సింగరేణి సంస్థ పదోన్నతి పై ఈఈ సెల్ ఇంచార్జ్‌గా నియామకమైన ఏజేఎం మురళీధర్ రావు శుక్రవారం రోజున సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఛాంబర్‌లో ఈఈ సెల్ ఇంచార్జ్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంధి, సిఎంఓఏఐ ప్రతినిధులు, అధికారులు ఏజేఎం మురళీధర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్‌గా భాధ్యతలు చేపట్టిన జి.వి.కిరణ్ కుమార్

**కొత్తగూడెం, మే 2 – ప్రభాతవార్త:**



ఈఎస్ఐసి సంస్థకు అడిషనల్ కమిషనర్‌గా డెప్యుటేషన్ వెళ్ళి తిరిగి సింగరేణి సంస్థలో బాధ్యతలు చేపట్టిన అనంతరం సింగరేణి సంస్థ పదోన్నతిపై జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్‌గా నియామకమైన జి.వి.కిరణ్ కుమార్ శుక్రవారం రోజున సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఛాంబర్‌లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంధి, సిఎంఓఏఐ ప్రతినిధులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యూనియన్ నాయకులు జి.వి.కిరణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినంధనలు తెలిపారు.




# ఉచిత క్రీడా శిబిరాలు ప్రారంభించిన ఏటిడిఓ

**పాల్వంచ టౌన్, మే 2 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియంలో శుక్రవారం ఉచిత క్రీడా శిబిరాలో భాగంగా అథ్లెటిక్ క్రీడలను ఏటీడిఓ చంద్రమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఉచిత శిబిరాలు ఉపయోగించుకుంటే వారికి ఈ క్యాంప్ ద్వారా పిల్లలకు మంచి వ్యాయామము వినోదముతో పాటు క్రమ శిక్షణ నేర్చుకోవాలని కొరారు. మంచి శిక్షణ పొందిన కోచ్ నాగేందర్ ద్వరా ఈ క్యాంపు లో అథ్లెటిక్స్ లో మెలకువలు నేర్చుకొని రాష్ట్రస్థాయిలో పతకాలు గెలుపొందలని కొరారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ గౌరవ సలహాదారు మహిధర్, టెన్నిస్ అసోసియేషన్ పాల్వంచ సెక్రటరీ భాస్కర్, కోశాధికారి కబీర్దాస్, వంశీ, టెన్నిస్ కోచ్ డానియల్ రాంబాబు, అథ్లెటిక్ కోచ్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్

## - నేడే సదస్సు హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ.. సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపిఎం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలో భారీ ర్యాలీ ,ప్రదర్శన, సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ సదస్సుకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో భద్రాద్రి జిల్లాలో నీ భూముల అన్నిటికీ గోదావరి జలాలు, అందించాలని, గోదావరికి గండి కొట్టి కాలువలు నిర్మించడం ద్వారా ప్రజలకు మంచినీటి కొరత ఏర్పడింది ప్రభుత్వ అధికారులు నివారించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ,ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొని సదస్సు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, మండల కన్వీనర్ పెద్దిని వేణు, మండల కమిటీ సభ్యులు రామడుగు వెంకటాచారి ,విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, మిరియాల మోహన్ రావు ,రాయి రాజా ,చల్లపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి వ్యవసాయ కూలీలపై చిన్న చూపు తగదు..

**- ఉపాధి కూలీలకు కనీసం వేతనం 300 ఇవ్వాలి**

**- పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలి**

**చింతకాని ప్రభాత వార్త మే 2 :**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యవసాయ కూలీలపై చిన్నచూపు తగదని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకిరాములు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలో నరసింహపురం గ్రామంలో ఉపాధి కూలీల కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా వత్సవాయి మాట్లాడుతూ ఉపాధి కూలీలను ఇబ్బందులకు గురి చేయకుండా పాత పద్ధతిలోనే పనులు నిర్వహించేలా చూడాలన్నారు. కూలీలకు కనీస వేతనం 300 రూపాయల వరకు చెల్లించాలని పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించి మెడికల్ కిట్లు టెంట్ హౌస్ లు మంచినీళ్ల బాణాలు తదితర నిత్యవసర వస్తువులను పని ప్రదేశాల్లో ఉంచాలన్నారు కూలీలను ఫోటోలు తీసే పద్ధతులు ఒకేసారి మాత్రమే తీయాలి తప్ప రెండుసార్లు ఫోటోలు తీసే పద్ధతులను రద్దు చేయాలన్నారు. రెండోసారి ఫోటోలు దిగాలంటే ఎండలు ఎక్కువయి వడదెబ్బకు గురవుతున్న పరిస్థితి నెలకొంటుంది అన్నారు. కొలతలు లేకుండా కనీస వేతనం 300 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 15 రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించాలన్నారు. వ్యవసాయ కూలీలపై సవతి



తల్లి ప్రేమ చూపిస్తే సహించబోమన్నారు. వేలకోట్ల రూపాయలు కార్పొరేట్ శక్తులకు బ్యాంకు రుణాలు రుణమాఫీలు చేస్తారు కార్మికులకు కనీస వేతనం 300 రూపాయలు చెల్లించటానికి మాత్రం డబ్బులు ఉండవని చెప్తున్నారు ఇలాంటి పద్ధతులను భవిష్యత్తులో కొనసాగిస్తే ప్రజల బుద్ధి చెప్పే పరిస్థితి కచ్చితంగా వస్తుందని వారి పక్షాన వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దేశపోయిన ఉపేందర్ గడ్డం కోటేశ్వరరావు ఐద్వా మండల మహిళా సంఘం అధ్యక్షురాలు దొడ్డ అనిత. నన్నక కృష్ణమూర్తి, ఉప్పెల్లి నాగేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు నమోదు, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం అమలకు శిక్షణ

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలో స్థానిక రైతు వేదిక నందు ఫార్మర్ రిజిస్ట్రీ మరియు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురించి దృశ్య శ్రవణ మాధ్యమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి వ్యవసాయ అధికారులకు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ రైతులకు సులువుగా అందుబాటులో ఉండటానికి మరియు రైతు భూముల వివరాలు అన్ని ఒక దగ్గర అనుసంధానించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. జిల్లా లోని అందరూ రైతులు మొబైల్ యాప్ ద్వారా కానీ వెబ్ పోర్టల్ ద్వారా కానీ వ్యవసాయ విస్తరణ అధికారులు వారి క్లస్టర్ పరిధిలో గల అన్ని గ్రామాలలో క్యాంపు ను చేపట్టడం జరుగుతుంది. ఈ రైతు నమోదు ప్రక్రియ ఈ నెల 5వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అగ్రి స్టాక్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుంది. అదే విధంగా రైతు ముంగిట్లో




శాస్త్రవేత్తల కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, సాంకేతిక సలహాలు మరియు మెలకువలు రైతులకు ఈ కార్యక్రమాల ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్ మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు, మధిర స్వర్ణ విజయ చంద్ర గారు, మండల వ్యవసాయ అధికారులు పి. వినయ్ కుమార్ బోనకల్, ఎస్. మానస చింతకాని, కె. సాయి దీక్షిత్మధిర, టి. వేణు యాదవ్ ముదిగొండ, బి. సాయి శివఎర్రుపాలెం, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ముదిగొండ మధిర మండలాల్లో డిప్యూటీ సీఎం పర్యటన

**ముదిగొండ మే 2 ప్రభాతవార్త :**

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శనివారం ముదిగొండ మధిర మండలాల్లో పర్యటించనున్నారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం కు చేరుకోనున్న ఆయన శనివారం ఉదయం 9.45ని. లకు ముదిగొండ మండలంలోని పమ్మి గ్రామానికి చేరుకొని అక్కడ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ. 83 లక్షల అంచనా తో చేపట్టే పనులకు భూమి పూజ చేస్తారు. అనంతరం పల్లవి గ్రామానికి చేరుకొని గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బిచ్చల బిక్షం కూతురు వివాహ వేడుకలో పాల్గొంటారు. బాణాపురం చేరుకొని బాణాపురం ఎస్సీ కాలనీ నుండి మంగాపురం తండా వరకు నూతనంగా రూ.8 కోట్ల 50 లక్షలు నిర్మించిన బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తారు. అనంతరం ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాచేపల్లి వయా వానాపురం వీటి రోడ్డు పనులకు రూ.6.70 ఓట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తారు. ముత్తారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు పలు ప్రైవేట్ కార్యక్రమాలతో పాటు మండలంలోని అధికారులతో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో డిప్యూటీ సీఎం సమావేశం కానున్నారు. కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6 గంటలకు మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. మధిరలో రాత్రి బస చేసి ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు తిరిగి హైదరాబాద్ బయల్దేరి వెళ్తారు.

# మెరిట్ విద్యార్థులను అభినందించిన ఐపిఎస్ అధికారి రిత్విక్ సాయి

**మధిర మే 2 ప్రభాతవార్త :**

మెరుగైన ప్రతిభతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మధిర పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కొట్టే రిత్విక్ సాయి (ఐపీఎస్) ఘనంగా సత్కరించి అభినందించారు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న డ్రైవర్ పొదిలిమురళికృష్ణ కూతురు పొదిలిపూజిత (967), మల్లికార్జున రావు కూతురు నంద్రుతేజస్వి (972) ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న



కుటుంబాల పిల్లలను ప్రోత్సహించే లక్ష్యంతో ఆ విద్యార్థులను తల్లిదండ్రుల తో మధిర పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆ విద్యార్థులను ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందజేశారు. పిల్లల్ని భవిష్యత్తులో మంచిగా చదవాలని మంచి మార్కులు సాధించాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ఎస్సై వాక చంద్రశేఖర రావు, పోలీస్ సిబ్బంది పాల్గొని అభినందనలు తెలియజేసారు.




# ఓపెన్ జిమ్‌కై స్థల పరిశీలన

**మధిర మే 2 ప్రభాతవార్త :**



మధిర టివిఎం హైస్కూల్ ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ పరిశీలించారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా ద్వారా వాకర్స్ క్లబ్ సభ్యులు టీవీఎం హైస్కూల్ నందు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మధిర మున్సిపల్ కమిషనర్ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలన చేసి చేసి ఎక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు సేకరించారు. నివేదిక తయారుచేసి అనుమతి తీసుకోవడం ద్వారా త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# సమ్మె సన్నాహక పోస్టర్ ఆవిష్కరణ

**మధిర మే2 ప్రభాతవార్త :**




మధిర డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల మే 7 మొదటి డ్యూటీ నుండి జరుగు సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ను ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలియం చేయాలని, ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 సంవత్సర వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త అలవెన్సు అమలు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ జరిగి అన్ని బకాయిలు చెల్లించాలని, 2021,2025 వేతన సవరణలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం ప్రభుత్వం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కొని ఆర్టీసీకి ఇవ్వాలని, కారుణ్య నియామకాలు రెగ్యులర్ రెగ్యులర్ ప్రతిపాదన కింద పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అద్దె బస్సుల మరియు ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లను ఇతర సిబ్బందిని ఆర్టీసీలోనికి తీసుకోవాలని 2019 సమ్మె కాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తివేయాలని, పిఎఫ్, దిదిళీ నుండి యాజమాన్యం వాడుకున్న డబ్బులను వడ్డీతో సహా చెల్లించాలని, ఔట్సోర్సింగ్ మరియు కాంటాక్ట పేరు మీద పనిచేస్తున్న అధికారులను సూపర్వైజర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. అరుణకుమారి, సహాయ కార్యదర్శి ఎం రామచంద్ర రావు , రీజియన్ నాయకులు లాజర్,మధిర డిపో అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు , ఎం గోపాలరావు, జెవి కృష్ణారావు ,జేఏసీ సభ్యులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయడం జరిగింది.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ.....

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి...**

**- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**





కొత్తగూడెం, మే 2 – ప్రభాతవార్త: భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్‌తో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పునఃరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికలు, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, కొత్తగూడెం ఆర్డీవో మధు, హౌసింగ్ పీడీ శంకర్, సుజాతనగర్ తహసీల్దార్ మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ (యూజీ) పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

**- పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుంది..**

**- బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...**



కొత్తగూడెం క్రైం, మే 2 – ప్రభాతవార్త: ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలయిన కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల, పాల్వంచ లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (కేఎస్ఎం) వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించబోయే అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలను చేయడం జరిగింది...అభ్యర్థులంతా అడ్మిట్ కార్డు నందు సూచించబడిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి..

**- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడును.**

**- పరీక్ష సమయం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగును.**

**- పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను గానీ, ఆభరణాలను గానీ, షూస్, సాక్స్, బెల్ట్ లు (ఉదా : చెవి దిద్దులు, క్లిప్పులు, రింగులు, మెట్టెలు, చైన్లు మరియు ఇతర ఆభరణాలు మరియు తాళ్ళు, తాయెత్తులు) బ్యాగులు లాంటివి అనుమతించబడవు. ఇలాంటివి ఏమీ లేకుండా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించడం జరుగుతుంది.**

**- పరీక్ష కేంద్రం ప్రవేశద్వారం వద్ద పురుషులను, స్త్రీలను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు.**

**- అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు, గుర్తింపు కార్డు, రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఒక పోస్ట్ కార్డు సైజు ఫోటోను తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావలెను.- పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయి.**

**- పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదు.**

**- పరీక్ష రోజున పరీక్షా కేంద్రాలకి దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, కంప్యూటర్ సెంటర్లు మూసివేయబడును.**

**- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని ముందుగానే బయోమెట్రిక్ ద్వారా చెక్ చేసి, పరీక్ష రాసే సమయంలో వీడియోగ్రఫీ చేయబడును.**

**- పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు మంచినీటి సౌకర్యం, అత్యవసర వైద్య సేవలకు గాను ఏర్పాటు చేయడం జరుగుతుంది.**

**- జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న అభ్యర్థుల కొరకు కొత్తగూడెం బస్టాండు, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లలో, బస్సులు ఆగు స్థలాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకొనుటకై క్యూఆర్ కోడ్ ను అంటించడం జరుగుతుంది.**

**- అభ్యర్థులు పరీక్ష రాయడానికి ఎలాంటి పెన్నులు, పెన్సిల్స్ తీసుకురావద్దు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు ప్రతి ఒక్కరికి బ్లాక్ బాల్ పెన్ ఇస్తారు.**

**- పరీక్షకు హాజరయ్య అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు సంబంధించిన ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు.**

# కోర్టుకేసులో ఉన్న భూమికి అనుమతులిస్తారా..?

**-కూసుమంచి ఇన్ చార్జ్ తహసీల్దార్ నిర్వాకం..**

**-చెప్పుకుందామని ఆఫీస్ కు వెళ్తే ఆగ్రహిస్తున్నారు**

**-పెట్రోల్ బంక్ పనులు తక్షణమే ఆపేయాలి**

**-బంక్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి**

**-విలేకర్ల సమావేశంలో బాధితుడు అర్వపల్లి రాము**

కూసుమంచి, మే 2 (ప్రభాతవార్త) : కోర్టులో కేసు నడుస్తున్న భూమిలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి కూసుమంచి తహసీల్దార్ అనుమతులు ఇచ్చారని, కేసు నడుస్తుండగా అనుమతులు ఎలా ఇస్తారో చెప్పాలని బాధితుడు కూసుమంచి గ్రామానికి చెందిన అర్వపల్లి రాము అధికారులను కోరారు. ఈ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తన బాధను అర్థం చేసుకుని కేసు విచారణ చేయాలని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని కూసుమంచి ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశంలో అర్వపల్లి రాము మాట్లాడారు. తన తండ్రి అర్వపల్లి శంభయ్యకు కల్లెపు ఉపేంద్ర అనే కూతురు, రామకృష్ణ, రాము అనే ఇద్దరు కుమారులు ఉన్నారని, మాకు నేషనల్ హైవే పక్కనే కూసుమంచి రెవెన్యూ పరిధిలో 381 సర్వే నెంబర్ లో 2.25ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. నేషనల్ హైవే రోడ్డు కింద 18.1/3 కుంటల భూమి వెళ్ళగా దానికి రూ.6,86,666 నష్టపరిహారం అర్వపల్లి రామకృష్ణ పేరుతో ఇచ్చారని తెలిపారు. అయితే అంతకు ముందే అర్వపల్లి శంభయ్యకు చెందిన భూమి విషయంలో ఖమ్మం జిల్లా కోర్ట్ నందు పార్టిషన్ పిటిషన్ వేశామని తెలిపారు. కోర్టు కేసులో ఉన్న భూమికి నష్టపరిహారం ఒక్క కుమారుడి పేరుతో ఎలా ఇస్తారని ఆనాటి జాయింట్ కలెక్టర్ అనురాగ్ జయంత్ కు ఫిర్యాదు చేయగా తక్షణమే విచారణ చేపట్టిన జేసీ నష్టపరిహారం ను జాయింట్ కోర్టులో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు.

**-కోర్టులో ఉన్న భూమికి బంక్ కు అనుమతులు..**



ఉమ్మడి ఆస్తిపై కోర్టులో పిటిషన్ ఉండగా, అట్టి భూమిలో మరో వ్యక్తి పెట్రోల్ బంక్ ని ర్మాణం చేసుకునేందుకు కూసుమంచి ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ పెట్రోల్ బంక్ నిర్మాణంకు థర్డ్ పార్టీకి అనుమతించిందని అర్వపల్లి రాము ఆవేదన వ్యక్తం చేశారు. కూసుమంచి గ్రామానికి చెందిన కూసుమంచి రెవెన్యూలోని సర్వేనెంబర్ 381అ1/2 ఖమ్మం జిల్లా కోర్టు నందు తన సోదరుడు అర్వపల్లి రామకృష్ణ 2011లో పార్టిషన్ వేసి ఉన్నారని, 2015 నందు జాతీయ లోక్ అదాలత్ నందు ఫైనల్ డిగ్రీ పొంది ఉన్నారన్నారు. ఐటెం నెంబర్ 4 గల భూమిని ఎవ్వరికీ వేరు చేయలేదని, ఈ భూమిని కూడా పార్టిషన్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. మరో పార్ట్ భూమి ఎన్ హెచ్ఎ కి గంగబండతండవైపు సర్వే నెంబర్ 381ఇ 1/2/2/1 లో అర్వపల్లి రామకృష్ణ నుండి థర్డ్ పార్టీ ఒక వ్యక్తి పెట్రోల్ బంక్ కొరకు లీజు అగ్రిమెంట్ చేసుకున్నాడని తెలిపారు. ఇదే సర్వే నెంబర్ లో నిర్మించాల్సిన పెట్రోల్ బంకును దానికి బదులుగా ఎన్ హెచ్ఎ రోడ్డు కు కుడివైపున కూసుమంచి వైపు సర్వే నెంబర్ 381అ1 /2 లో పెట్రోల్ బంక్ నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టడానికి అనుమతులు ఇచ్చారని తెలిపారు. దీనిని వెంటనే మార్చాలని అదేవిధంగా కోర్టు కేసులో ఉన్న భూమిలో థర్డ్ పార్టీకి బంకు నిర్మాణానికి ఎలా అవకాశం ఇస్తారని నేను అనేక దఫాలుగా తహసీల్దార్ ను కలిసేందుకు వెళ్తుంటే తనపై చీదరించుకోవడం, ఆగ్రహించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో ఉన్న భూమిలో పెట్రోల్ బంక్ కు అవకాశం ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అర్వపల్లి రాము కోరారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే విచారణ చేసి బంక్ యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**-కోర్టు కేసు లేదని చెబితేనే అనుమతి ఇచ్చాను ... తహసీల్దార్**

కోర్టు కేసులో ఉన్న భూమిలో పెట్రోల్ బంక్ నిర్మాణం విషయమై అర్వపల్లి రాము చేసిన ఆరోపణలపై కూసుమంచి ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ ని కూసుమంచి విలేకర్లు వివరణ కోరగా కోర్టు కేసు లేదని ఆ భూమి పార్టిషన్ చేసుకున్నామని, ఆ తరువాతనే లీజ్ కు తీసుకున్నామని బంక్ యజమాని మాకు చెప్పడం వల్లన అనుమతులు ఇచ్చామని తెలిపారు. ముందుగా ఏ వన్ నోటీస్ జారీ చేసి 15 రోజులు అనంతరం అన్ని కాగితాలు ఇచ్చామని తెలిపారు. అన్ని రికార్డు ప్రకారమే ఎక్కడ పొరపాటు లేకుండా పెట్రోల్ బంక్ అనుమతికి ముందుకెళ్లామని, ఖమ్మం ఆర్డీవో నుండి బంకు యజమాని అనుమతులు తెచ్చుకున్నారని ఇంకా లీడ్ డీడ్ ఉన్నందున కోర్టు నుండి కూడా బంకు యజమాని అనుమతులు తెచ్చుకున్నట్లు తెలిపారు. కానీ భూమి ఒక దగ్గర ఉండి మరో చోట బంక్ నిర్మాణం చేస్తున్నారనే విషయంపై తమను బంక్ యజమాని మిస్ గైడ్ చేసినట్లు కన్పిస్తుందన్నారు. ఒక వేళ తప్పు జరిగింది అని తెలిస్తే కచ్చితంగా రీవెరిఫికేషన్ చేసి అనుమతులు రద్దు చేస్తామని చెప్పారు. ఒకవేళ లొకేషన్ మారినట్లయితే దానిని తిరిగి పునః పరిశీలన చేస్తామని తెలిపారు.

# గురుకులం ఆర్సీవోగా బాధ్యతలు చేపట్టిన అరుణకుమారి



భద్రాచలం, ప్రభాతవార్త : ఖమ్మం రీజియన్ గురుకులాల సమన్వయ అధికారిణి (ఆర్‌సీవో)గా అరుణ కుమారి శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఐటీడీఏ కార్యాలయంలో గురుకులం ఆర్ సి ఓ గా పనిచేసిన నాగార్జున రావు మేడ్చల్ రంగారెడ్డి ఆర్‌సిఓ గా శుక్రవారం విధుల నుండి విడుదలై అరుణ కుమారికి బాధ్యతలు అప్పగించారు. ఐటీడీఏ భద్రాచలం గురుకులం ఆర్సిఓగా బాధ్యతలు స్వీకరించిన అరుణకుమారి, బదిలీ అయిన ఆర్ సి ఓ నాగార్జున రావులు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును తమ ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పిఓ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ వారిని అభినందించారు.

# టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం

**-రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**-సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక**
**-20 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి**
**-ఖమ్మంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, మే 2, ప్రభాత వార్త: ఒక సంస్థ, వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం నగరంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..సింథటిక్ రన్నింగ్ ట్రాక్ తెలంగాణ రాష్ట్రంలో 5 చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, ఖమ్మం నగరంలో 6వ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మించుకుంటున్నామని, ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణకు కూడా పక్కా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మన పిల్లలకు మంచి శిక్షణ అందించే విధంగా కోచ్ లను ఎంపిక చేయాలని అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమి గుర్తించాలని మంత్రి ఆర్డిఓకు సూచించారు. వైద్య కళాశాల, సమీకృత గురుకులంతో పాటు ఖమ్మంకు అందుబాటులో ఉండేలా పెద్ద స్టేడియం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరు చేయిస్తానని అన్నారు. ఒక సంస్థ, వ్యవస్థ నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, క్రీడల వల్ల మనం టీం వర్క్ నేర్చుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..25 సంవత్సరాల క్రితం ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారని, నేడు అదే స్టేడియంలో మంత్రివర్యులు వివిధ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాల్లో ఖమ్మం స్టేడియంలో ఉన్న వసతులు, సౌకర్యాలు లేవని అన్నారు. క్రీడాకారుల పట్ల ప్రత్యేకమైన ప్రేమతో ఈ సౌకర్యాలు సృష్టించినందుకు మంత్రికి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్, టేబుల్ టెన్నిస్ హాల్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వాలీబాల్ గ్రౌండ్ నిర్మాణానికి వచ్చిన ప్రతిపాదనలు కూడా పరిశీలించి త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఇటీవల నిర్వహించిన సి.ఎం. కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలలో ఎక్కువ పతకాలు సాధించిన సందర్భంగా వారిని మంత్రి అభినందించారు. సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అంతకుముందు ఐటీ హబ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోటి 25 లక్షలతో నిర్మించనున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## రేపు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**-జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

క్రైమ్ ఖమ్మం మే 2 ప్రభాత వార్త : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నగర పరిధిలో ఈనెల నాలుగో తేదీన జరగనున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ప్రకటించారు, శుక్రవారం ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు, నీట్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు భారతీయ నాగరికత సురక్ష సంహిత యాక్ట్అమలులో ఉంటుందని పేర్కొన్నారు, ఈ నేపద్యంలో పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఆయుదురోగమించి గుంపులుగా ఉండరాదు అని హెచ్చరించారు, ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ మమ్మల్ని చేసామని తెలిపారు, సమాచారం సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, రాజకీయ పార్టీలు ఇవి దుర్గాల ప్రజలు సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు, నగరంలో గుర్తించిన ప్రకారం ఎస్సార్ అండ్ వీ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల, శాంతినగర్ హై స్కూల్, ఎన్ఎస్పి రోడ్డు లోని నిర్మల హృదయ స్కూల్, రైల్వే స్టేషన్ సమీపంలోని మహిళా డిగ్రీ కళాశాల, ఇల్లందు రోడ్ లోని యూనివర్సిటీ పీజీ కళాశాల, కరుణగిరి సమీపంలోని కేంద్రీయ విద్యాలయంలో ఈ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు.

# నక్సల్స్ తో శాంతి చర్చలపై పెరుగుతున్న ఒత్తిడి

**-కాంగ్రెస్ తో సహా అనేక రాజకీయ పార్టీల ప్రదర్శనలు**
**-ఆపరేషన్ కగార్ను వెంటనే ఆపాలంటూ డిమాండ్**




ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి : నక్సల్స్ పై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ను వెంటనే నిలిపివేయాలని నక్సస్తో శాంతి చర్చలు జరపాలని అనేక రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతున్నాయి. కాంగ్రెస్ పార్టీతో సహా బీఆర్ఎస్ వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు హక్కుల సంఘాలు గత కొద్ది రోజులుగా ఈ అంశంపై పలు నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. శుక్రవారం ఖమ్మం నగరంలో వామపక్ష పార్టీలతో సహా పలు రాజకీయ పార్టీలు నగరంలో ప్రదర్శన నిర్వహించి ఖమ్మం జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవ హారం నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ప్రదర్శన అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు నక్సల్స్ తో శాంతి చర్చలు వెంటనే జరపాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శాంతి చర్చలకు పిలవాలని నక్సల్స్ అనేకసార్లు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా నక్సల్స్ ను కాల్చి చంపటమే ధ్యేయంగా ముందుకు సాగడం సరైనది కాదని ఆయా పార్టీల నాయకులు పేర్కొంటున్నారు. సొంత దేశంలోనే దేశ పౌరులుగా ఉన్న నక్సలైట్ల పై ఏకంగా సైనిక చర్య సరికాదని వారు పేర్కొంటున్నారు. నక్సల్స్ సమస్య శాంతిభద్రతల సమస్యగా గాక సామాజిక సమస్యగా చూడాలని ఆయా పార్టీల నాయకులు అంటున్నారు. చతిస్గఢ్లోని కర్రీగుట్టలపై సైనికులు నక్సల్స్ ను ఏరువేసే క్రమంలో శాంతి చర్చలకు ఆస్కారం ఇవ్వకుండా హెలికాప్టర్ల, అత్యాధునిక ఆయుధాలు ఉపయోగించి డ్రోన్లు హెలికాప్టర్ ద్వారా కాల్పులు జరుపుతున్నారని, శత్రుదేశం సైనికులపై యుద్ధం చేస్తున్నట్లు నక్సల్స్ పై చేయడం సరైనది కాదని వారు పేర్కొంటున్నారు. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి నక్సలైట్లను శాంతి చర్చలకు పిలవాలని ఆయా పార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తుందని ఆరోపించారు వరవరరావు తో పాటు ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వారిని జైల్లో పెట్టి హింసించిన ఉదంతాలు మన ముందు ఉన్నాయన్నారు. నక్సల్ నక్సల్స్ పై జరుగుతున్న దాడుల్లో అమాయక గిరిజనుల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని కాల్పులను వెంటనే విరమించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులతో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రషీద్ తదితరులు ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.




## న్యాయవాద సంక్షేమ సంఘం ఎన్నికల ఫలితాలు

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త : శుక్రవారం జరిగిన ఖమ్మం జిల్లా న్యాయవాద సంక్షేమ సంఘం ఎన్నికలలో 4 డైరెక్ట్ ల కు జరిగిన ఎన్నిక ల ఉదయం 10గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం 529 ఓట్ల కు గాను 429 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అని ఎన్నికల అధికారి ప్రకటించారు 4 డైరెక్ట్ ల పోస్టులకు ఆరుగురు అభ్యర్థులు పోటి పడగా వారిలో1 ఆవుల అనురాధ 2.షేక్ నస్రిన్ 3.కాసర రాజశేఖర్ రెడ్డి4.పాలవెల్లి వెంకటేశ్వర్లు.ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఫలితాల అనంతరం న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. నూతన 4 డైరెక్ట్ లకు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అభినందనలు తెలిపారు. వివిద న్యాయవాద సంఘాలు ఐఏఎల్, ఐలు, టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ సంఘాలు అభినందనలు తెలిపాయి.

## రాహుల్ ఆలోచనను కేంద్రం ఓకే చేయడం సంతోషకరం

**-రాహుల్,రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ దేశవ్యాప్తంగా కొలగణన జరపాలని తద్వారా ఏ కులం యొక్క సంఖ్య ఎంత ఉందో దానికి అనుగుణంగా వారికి రాజకీయ పదవులతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని చేశారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. అప్పట్లో రాహుల్ గాంధీ కులగణన నినాదంపై ఆనాడు విమర్శలు చేసిన కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు ఈరోజు రాహుల్ ఆలోచన విధానానికి ఓకే చెప్పడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం , నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితో మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా పి సి సి అబ్జర్వర్ బత్తిన శ్రీనివాసరావు, రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు,పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, జిల్లా లీగల్ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికా నాయుడు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,చామకూరి వెంకటనారాయణ, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నరాల నరేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్ , జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జ సూర్యనారాయణ, కొంటెముక్కల నాగేశ్వరరావు, కిలారి అనిల్ కుమార్, షేక్ పాషా,నాయకులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం, మే 2, ప్రభాత వార్త : భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మురుగు నీటి పైప్ లైన్ భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 249.5 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ పనులను అమృత్ 2 పథకం క్రింద మంజూరు చేసుకోవడం జరిగిందని, వీటిలో 189 కోట్ల 50 లక్షల రూపాయలు భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం, రూ.60 కోట్లు రాబోయే 10 సంవత్సరాలకు వాటి నిర్వహణకు కేటాయించడం జరిగిందని అన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంలో డ్రైనేజ్ లైన్ 8.5 కిలోమీటర్లకు గాను 1.54 కిలోమీటర్లు, 432 మ్యాన్ హోల్స్ నిర్మాణానికి గాను 73 మ్యాన్ హోల్స్ నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. ధంసలాపురం చెరువు వద్ద 44 ఎం.ఎల్.డి సామర్థ్యంతో, పుట్టకోట చెరువు వద్ద 9.5 ఎం.ఎల్.డి సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మురుగు నీటి కాల్వల 2.5 కిలో మీటర్ల వరకు ఎటువంటి నిర్మాణాల తొలగింపు లేకుండా పూర్తి చేయవచ్చని, 1.5 కిలో మీటర్ వరకు ప్రస్తుతం పూర్తయిందని, పెండింగ్ కిలో మీటర్ నిర్మాణం అదనపు బృందాలు ఏర్పాటు చేసి పూర్తి చేయాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయి పర్యటించి అవసరమైన పరీక్షలు పూర్తి చేసి, మురుగు నీటి కాల్వల నిర్మాణం అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పనులలో ఆశించిన స్థాయిలో పురోగతి రాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం కాకపోతే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఇ,ఏఇ లు పాల్గొన్నారు.

# 70 లక్షల మొక్కలు నాటడమే వన మహోత్సవ లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, మే 2, ప్రభాతవార్త:**




2025-26 వన మహోత్సవంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులతో వనమహోత్సవం పై ఐటీడీఏ పీవో రాహుల్ మరియు అటవీశాఖాధికారి కృష్ణ గౌడ్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగా అన్ని శాఖలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాది వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులకు, ఇంటి ఆవరణ, రహదారుల వెంట, కెనాల్ బండ్ ప్లాంటేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యధికంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 30 లక్షల మొక్కలు, టీ జి ఎఫ్ డి సి శాఖకు 12 లక్షల మొక్కలు, అటవీశాఖ 10 లక్షలు, సింగరేణి 10 లక్షలు, ఉద్యానవన శాఖ 5.7 లక్షలు, వ్యవసాయ శాఖ 5 లక్షలు, ఇరిగేషన్ 2 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాలను నిర్దేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటే మొక్కలు ఎక్సైజ్ శాఖ అధికారులు తాటి మరియు ఈత చెట్లను నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మునగ మొక్కలు, అటవీశాఖ వెదురు మొక్కలు, విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలల్లో ఔషధ మొక్కలు అయినటువంటి తులసి, కరివేపాకు, ఉసిరి, మునగ మరియు వెలగ మొక్కలను నాటాలన్నారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న కెనాల్ బండ్ ప్లాంటేషన్ లో సుబాబులు మరియు వట్టివేర్లు మొక్కలు నాటాలన్నారు. ఆసక్తి గల రైతులకు అటవీ శాఖ నర్సరీలలో టేకు, ఎర్రచందనం మరియు వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలని, వారికి కావలసిన మొక్కలను గ్రామీణ అభివృద్ధి సంస్థ నర్సరీ నుండి తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల త్రవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కిషోర్, ఇరిగేషన్ ఈ ఈ అర్జునరావు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు చలో బస్ భవన్...

**- ఆర్టీసీ కార్మికులు సమస్యలు పరిష్కరించండి, ఐఎన్‌టియుసి**

**సత్తుపల్లి మే 2 ప్రభాతవార్త :**

ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఐఎన్టీయూసీ కార్మిక సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం తలపెట్టినచలో బస్ భవన్ ముందు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ కార్మిక సంఘం శుక్రవారం పిలుపునిచ్చింది. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మిక డిమాండ్లు యాజమాన్యం త్వరగా పరిష్కరించాలని ఐఎన్టీయూసీ సంఘం నాయకులు ఎన్ రామకృష్ణ , గడ్డం. శ్రీనివాసరావు, హనుమంతరావు కోరారు. చలో బస్ భవన్ ముందు నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు వారుతెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం కార్మికుల సమస్యల్ని పరిష్కరించకపోవడంతో పాటు పనిభారాన్ని కూడా పెంచు తోందని ఐఎన్టీయూసీ అనుబంధ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూని యన్ (ఎస్ డబ్ల్యూయూ) విమర్శించింది. యాజమాన్యం తీరును నిరసిస్తూ మే 3న ఖిచలో బస్భవన్ఖి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణ



యించినట్లు ఖిమోటార్ వెహికిల్ చట్టాన్ని అతిక్రమించి అధిక గంటలు పనిచేయిస్తున్నారన్నారు. హైదరాబాద్ లో 14 గంటలు, జిల్లాల్లో 16 గంటలు డ్యూటీ చేయి స్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధానాలు, నిబంధనలు టీజీ ఎస్ఆర్టీసీలోనే ఉన్నాయి అని వారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు 2022 ఏప్రిల్ 1 నుంచి ఈఎల్ డబ్బులివ్వట్లేదు 2021 వేతన సవరణ అమలుచే యా లని ఆలస్యమైతే 25 శాతం ఐఆర్ ప్రకటించాలిఖి అని ఎస్ డబ్ల్యూయూ ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరింది.

# ధాన్యం కొనుగోలులో అన్నదాతలకు అన్యాయం..

**- మిల్లర్లకోసమేనా ప్రభుత్వం?**

**- రైతుల కన్నీటి పర్యవసానంగా ఐదు కేజీల తరుగు పై సిపిఎం నేతల నిరసన**

**కొణిజర్ల మే 02 ప్రభాతవార్త:**

కొణిజర్ల మండలంలోని లక్ష్మీపురం వద్ద కొనుగోలు కేంద్రంలో రైతులు గత 20 రోజులుగా ధాన్యాన్ని అమ్మేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సంస్థ వెంటనే ధాన్యం కొనుగోలు చేసి బస్తాలు రవాణా చేసేందుకు తగిన సంఖ్యలో లారీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, స్థానిక సిపిఎం గ్రామ శాఖ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి క్వింటాకు ఐదు కేజీల తరుగు విధించడాన్ని రైతులు తీవ్రంగా నిరసించారు. అలాగే గన్ని సంచులు సమయానికి అందకపోవడం, కాంటా వేసిన ధాన్యాన్ని రైతులే స్వయంగా మిల్లులకు పంపించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆకస్మిక వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ సమస్యలపై



తక్షణమే స్పందించిన భూక్యా వీరభద్రం మండల తహశీల్దార్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియజేశారు. రైతుల సమస్యలను ఐకెపి అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఐదు కేజీల అదనపు తరుగు విధానాన్ని నిలిపివేయాలని, కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చింతపల్లి ప్రసాద్, బానోత్ హరిచంద్, లక్ష్మీపురం గ్రామ కార్యదర్శి కావూరి సత్యనారాయణ, గ్రామ నాయకులు జట్ల రవికుమార్, ధరావత్ నంధ్యా నాయక్, ధరావత్ నరసింహారావు, కొచ్చర్ల బిక్షం, రైతులు గోంగూర కనకయ్య, లక్ష్మణ చారి, బుజ్జి, శివ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 02 :**




పదవ తరగతిలో మండలస్థాయి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన శ్రీ సత్యభాస్కర హైస్కూలు(మాంటిస్సోరి) విద్యార్థులు బండ్ల సత్యఅనిషినీ (585), అంచుమల్ల సిరి(583)లను మణుగూరు డీఎస్పీ కార్యాలయం నందు డీఎస్పీ రవీంద్రారెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి ఉధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**- కేంద్రప్రభుత్వ మావోయిస్టులతో చర్చలు జరపాలి**

**- మణుగూరు మండల అఖిలపక్ష రాజకీయపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే02 :**




ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలు, పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని మణుగూరు మండల అఖిలపక్ష రాజకీయపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మణుగూరు మండల అఖిలపక్ష రాజకీయపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. కగార్ పేరుతో పోలీసులు కర్రెగుట్టలో యుద్ధవాతావరణాన్ని సృష్టిస్తున్నారని, మావోయిస్టుల పేరుతో అమాయక గిరిజనులను బలితీసుకుంటున్నారన్నారు. కేంద్రప్రభుత్వం వెంటనే పోలీస్ బలగాలను వెనుకకు పంపాలన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా మావోయిస్టులతో కేంద్రప్రభుత్వం శాంతిచర్చలు జరపాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్షపార్టీల నాయకులు బి.అయోధ్యాచారి, వట్టం నారాయణదొర, కాటబోయిన నాగేశ్వరరావు, మిడిదొడ్ల నాగేశ్వరరావు, మల్లీడి లోకేష్, సత్రపల్లి సాంబశివరావు, జ్యోతిబసు, సోమేశ్వరగౌడ్, పెనుగొండ సాంబ, బోయిళ్ల వెంకటేశ్వర్లు, జంగం మోహన్‌రావు, ఎస్కే.సర్వర్, దుర్గ్యాల సుధాకర్, రాయల భిక్షం, లక్ష్మి, సీతారాములు, సతీష్, గొడిశాల రాములు, ఆదిలక్ష్మి, సతీష్‌కుమార్, సంజీవరెడ్డి, దుర్గం ప్రణయ్‌కుమార్, ఉపేందర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నాం..

## - విద్యుత్తు భద్రత వారోత్సవాల్లో మహేందర్



**ఇల్లందు టౌన్, మే 2, ప్రభాతవార్త:**

విద్యుత్ ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని కొత్తగూడెం జిల్లా విద్యుత్ ఎస్ఈ మహేందర్ తెలిపారు. జిల్లా సర్కిల్ పరిధిలో ఈనెల 1 నుండి 7 వరకు జరుగుతున్న విద్యుత్ భద్రత వారోత్స వాల్లో భాగంగా శుక్రవారం ఇల్లందులో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ చేయవలసిన విద్యుత్ పనులను స్వతహాగా వినియోగదారులు, రైతులు చేయొద్దని సూచించారు. జీరో ప్రమాదాల నివారణ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా ఉన్న, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకోద్దన్నారు. అటువంటి పరిస్థితులు వస్తే సంబంధిత విద్యుత్తు సిబ్బందికి తెలియజేయాలని కోరారు. బట్టలు ఆరవేసేందుకు ప్లాస్టిక్ దండాలను ఉపయోగించాలన్నారు. రేకులపై నుండి వెళ్లే విద్యుత్ వైర్లను దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాన్స్ఫార్మర్లు, కరెంటు స్తంభాల దగ్గరికి పశువులు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, సెల్ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడిచేతులతో తాకొద్దని కోరారు. ఎండాకాలంలో కూలర్ల వద్దకు చిన్నపిల్లలు వెళ్లకుండా చూడాలని తెలిపారు. ఎవరికైనా పొరపాటున విద్యుత్ షాక్ తగిలితే దగ్గర్లోని కర్ర, ప్లాస్టిక్ లాంటి వస్తువులతో వైర్లను వేరు చేయాలన్నారు. గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వలన తరచూ విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫీజులు మార్చడం, రిపేర్ చేయడం ప్రమాదకరమన్నారు. అవసరమైతే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. వ్యవసాయ మోటార్లకు, గృహాలకు అతుకులు లేని సర్వీసులను ఉపయోగించాలని సూచించారు. విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమంలో వంగిన పోలు, లూజు లైన్లు, అవసరమైన చోట మధ్య స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రమాదాలు నివారించడానికి నిరంతరం శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఈ రంగస్వామి, టెక్నికల్ డిఈ కృష్ణ, ఇల్లందు డిఈ కోటేశ్వరరావు, పలువురు ఏఈలు, సబ్ ఇంజనీర్లు, డాక్టర్ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం..

**ఇల్లందు టౌన్, మే 2, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, ఎమ్మెల్యే కోరం కనకయ్య చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జగదాంబ సెంటర్ వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వల్లనే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 4వేల కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేసి మతాలు, కులాలు, ప్రాంతాల ప్రజలను కలిసి, ఆయా రాష్ట్రాల సమస్యలపై పాదయాత్రను కొనసాగించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేస్తే మేలు జరుగుతుందని, దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని తెలిపారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ సూచనల మేరకు ముఖ్యమంత్రి కులగణన చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో జరిగే కులగణన జరగకుండా కొన్ని రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన కులగణనను పూర్తి చేయడం జరిగిందన్నారు. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని మాట్లాడడంతో కేంద్ర ప్రభుత్వం అలోచించి కులగణన చేసేందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సలహాలు, సూచనలు తీసుకోవాలని, రాజకీయాలకు అతీతంగా కులగణనను పూర్తిచేయాలని కోరారు. జమ్మూ కాశ్మీర్ లోని పహెల్గంలో పర్యాటకులపై జరిపిన దాడులలో ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరల ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి సైదులు, నియోజకవర్గ నాయకులు భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, శ్రీ హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, గౌస్, వార రవి, అజామ్, అంకెపాక నవీన్, సైదా మియా, చెరుకుమల్ల శంకర్, గణేష్, యండి. ఇబ్రహీం, గుండంపల్లి సతీష్, గిరి, మహమూద్, కమల్, రాజేందర్, బాధవత్ సరోజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నడిమూరు వైకుంఠదామానికి స్థల దానం



**కారేపల్లి మే 2 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ, నడిమూరు గ్రామంలో స్మశాన వాటిక లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో మృతి చెందింతే చిన్నసన్నకారు రైతులు తమ చేలలో దహన సంస్కారాలు చేస్తున్నారు. భూమి లేని పేదల కుటుంబాలలో వ్యక్తులు మరణిస్తే ఇతరుల దయాదక్షణ్యాలపై ఆధారపడి ఉండాల్సి ఉంటుంది. ఈక్రమంలో గ్రామస్తులు ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ట్రస్టీ, పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు దృష్టికి తీసుకవెళ్ళటంతో స్పందించిన ఆయన నడిమూరు గ్రామంలో తన ఆధీనంలోని 5 గంటుల స్థలాన్ని స్మశాన వాటిక(వైకుంఠదామం)కు దానం చేశారు. దీనికి సంబంధించి గ్రామస్తులు శుక్రవారం బోర్డును ఏర్పాటు చేసుకున్నారు. స్మశాన వాటికకు స్థలం దానం చేసిన డాక్టర్ పర్సా పట్టాభి రామారావు ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డిబోయిన శ్రీనివాస్, బోడ సెట్రాం, భూక్య మాన్‌సింగ్, తాండ్ర కార్తీక్, గొల్లమందల రాములు కాటయ్య, చిగురు రంగయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప కులాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి..

**ఇల్లందు టౌన్, మే 2, ప్రభాతవార్త:**



షెడ్యూల్డ్ క్యాస్ట్ లోని 59 ఉపకులాలకు చట్ట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులో ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు ప్రభుత్వ పథకాలలో తెలంగాణ ఉద్యమకారులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జోక్యం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఇల్లందు పురపాలక సంఘంలో కొందరు వార్డు స్పెషల్ ఆఫీసర్లు మాజీ వార్డు కౌన్సిలర్లతో కుమ్మక్కై ఎస్సీ లోని ఒకే కులం వారికి ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తూ మిగతా ఉపకులాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని పాన్ కార్డు, సిబిల్ స్కోర్ పేరుతో బ్యాంక్ అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇదేవిధంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులతో పాటు ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# రాజీవ్ యువవికాస్ దరఖాస్తుదారులకు నేడు ముఖాముఖి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

రాజీవ్ యు వికాస్ ఎస్సీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నేడు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. శనివారం మామిడి చెట్ల బడి వద్ద గల మెప్మా కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

# ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**గుండాల మే 2 ప్రభాతవార్త :**



పడుగొనిగూడెం గ్రామం లో శుక్రవారం ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జూలూరుపాడు గ్రామానికి చెందిన దుర్గ దేవుడమ్మ ఆద్వర్యం లో గురువారం ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించగా శుక్రవారం గ్రామంలోని ఆడబిడ్డల సహకారం తో బోనాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం లోని దొర వూకె బాబురావు, పటేల్ పెండెకట్ల యర్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల ఈ కార్యక్రమానికి తోబుట్టువులు, బంధువుల రాకతో పడుగోనిగూడెం గ్రామం లో పండుగ వాతావరణం చోటుసేసుకుంది.

# అకాల వర్షాల తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:**



ఇటీవల కురిసిన అకాల వర్షాల తో నష్టపోయిన రైతులను ప్రభు త్వం ఆదుకోవాలి అని తెలం గాణ రైతు సంఘం జిల్లా కార్య దర్శి బొంతు రాంబాబు, ఉపా ధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం బృందం బుధవారం రాత్రి కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న పంటలను, మిర్చి, ధా న్యం కలాలను కామేపల్లి మండల పరిధిలోని కామేప ల్లి, ముచ్చర్ల, జాస్తిపల్లి, బాసిత్ నగర్ తదితర గ్రామాల్లో పరిశీ లన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మా ట్లాడుతూ అనేక గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు గాలి, వర్షం కి రాలిపోవడం జరిగింది, బొప్పాయి తోటలు పూర్తిగా విరిగి పడిపోయి రైతులకు నష్టం జరిగింది అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి పోయింది అని, మిర్చి, మొక్కజొన్న రైతులకు కూడా నష్టం వాటిల్లింది అన్నారు, ఒకప్రక్క సరైన ధర లేక మిర్చి రైతులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు అని మరోవైపు అకాల వర్షాలు కురిసి కల్లాలో ఉన్న మిర్చి తడిసి పోయింది అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తె లంగాణ రైతు సంఘం కామే పల్లి మండల అధ్యక్షులు రా యల సత్యనారాయణ, వీరభ ద్రం, రాములు, అమరనేని కృష్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20 కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె

## - యాజమాన్యాలకు సమ్మె నోటీస్‌లు అందజేత

**అశ్వారావుపేట అర్బన్, మే 2 ప్రభాతవార్త:**



ఈనెల 20న కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర్య ఫెడరేషన్ అసోసియషన్‌ల జాయింట్ ప్లాట్ ఫామ్ అఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపులో భాగంగా చేపట్టే సార్వత్రిక సమ్మె నోటీస్‌లను శుక్రవారం పేటలో పరిశ్రమల యాజమన్యాలకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్నారు. లేబర్‌కోడ్‌లు అమలు జరిగితే కార్మిక సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుందని, ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారని, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. ఈ క్రమంలో సార్వత్రిక సమ్మెలో 20 రకాల ప్రధానమైన డిమాండ్‌ల సాధనకై సమ్మె నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్

**రుద్రంపూర్, మే 2 - ప్రభాతవార్త:**




సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్‌లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు, బాలికలకు), కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 3వ తారీఖు నుండి 28.05.2025 (25 రోజులు) వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడునని ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలు శనివారం మధ్యాహ్నం 01.00 గంటల లోపు కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ (9959508782)కు వారి యొక్క పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలిపారు. ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు ఆయా వేదికలలో, పైన తెలిపిన తేదీలు మరియు సమయాలలో పాల్గొని, క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినది గా కొరడమైనది.

# పాలీసెట్ ప్రవేశ పరీక్ష కోసం ఉచిత కోచింగ్

**రుద్రంపూర్, మే 2 - ప్రభాతవార్త:**



పాలీసెట్ ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకున్న పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం శనివారం నుంచి స్థానిక రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13వ తేదీన పాలీసెట్ ప్రవేశ పరీక్ష జరగనుందని, పూర్తి వివరాలకు 7989103692 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 12.30 గంటల వరకు కోచింగ్ ఉంటుందని తెలిపారు.

# త్వరితగతిన ఇంకుడు గుంతలు పూర్తి చేయాలి



**అశ్వారావుపేట రూరల్, మే 2 ప్రభాతవార్త:**

గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల పరిధిలోని అన్ని పాఠశాలలో ఇంకుడు గుంతలు పూర్తి చేయాలని ఎంఇఓ పి ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పిఎస్ నెహ్రూనగర్ పాఠశాలలో ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వం నిర్దేశించిన సూచనల ప్రకారం ఒక సెంటీమీటర్ పొడవు, ఒక సెంటీమీటర్ వెడల్పు, ఒక సెంటీమీటర్ లోతు చొప్పున చతురస్ర ఆకారంలో ఈ ఇంకుడు గుంతలను నిర్మించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పద్మ, సిఆర్‌పిలు ప్రభాకరాచార్యులు, రామారావు, మల్లేష్‌నాయక్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజుకు చేరిన ఇజిఎస్ ఉద్యోగుల పెన్‌డౌన్ కార్యక్రమం



**దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:**

పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఉద్యోగులు చేస్తున్న పెన్‌డౌన్ కార్యక్రమం శుక్రవారం నాటికి 3వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్తానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇజిఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ గత 4 నెలల జీతాల కొరకు, 2024 ఫిబ్రవరి 2న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించిన పే స్కేల్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్‌లు పరిష్కరించేంతవరకూ నిరసన కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఏసి అధ్యక్షులు వేముల సుధాకర్‌రావు, కోశాధికారి జిడిఆర్ పట్నాయిక్, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మయ్య, జెఇ స్వామి, కంప్యూటర్ ఆపరేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత జన్మదినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:**

ఈనెల 7వ తేదీన మన ఇంటి ఇలవేల్పు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవాన్ని పండుగల వాతావరణంలో ఘనంగా జరుపుకొని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటనలో పట్టణ అర్యవైశ్య అధ్యక్షులు దారా ప్రసాద్, కార్యదర్శి పసుమర్తి సాయిరామ్, ట్రెజరర్ దారా వెంకటేశ్వరావులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది లాగానే అంగరంగ వైభవంగా వాసవి అమ్మవారి జన్మదినోత్సవాన్ని జరుపుకుందామని ఇందుకు ఆర్యవైశ్యులందరూ సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు.




# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం

**దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:**



10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థికి దమ్మపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. దమ్మపేటకు చెందిన దారా వీరభద్రం మనవడు దారా అయ్యప్ప నితీష్ గుడివాడ విశ్వభారతిలో చదువుతుండగా 10వ తరగతిలో 583 మార్కులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ పెద్దలు అయిన దారా యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, కక్కిరాల రమేష్, దారా నాగేశ్వరరావు, దారా శేఖర్, బవిరిశెట్టి రాంబాబు, భీమవరపు శ్రీనివాసరావు, పసుమర్తి సత్యనారాయణ, అయ్యప్ప నితీష కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ మార్గాలను ఎంచుకోవాలి

## -మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి

**అశ్వారావుపేట టౌన్, మే2 ప్రభాతవార్త:**



10వ తరగతి అనంతరం భవిష్యత్‌ను బంగారుమయం చేసుకునేందుకు ఉత్తమ మార్గాలను ఎంచుకోవాలని మాజీ ఎంపిపి, మండల బిఆర్ఎస్ నాయకులు జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ముస్లిం మైనార్టీ పాఠశాలలో ఎంఇఓ ప్రసాదరావు అధ్యక్షతన 570కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి అనంతరం వ్యక్తిగత జీవితంలో అతి కీలకమైన ఘట్టమని ఈ రెండేళ్ళు మీరు ఎంచుకున్న చదువే జీవితానికి దిశా నిర్దేశకమని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడంలో ముందుకు వచ్చిన వారిని విద్యాశాఖ ఎప్పుడూ అభినందిస్తుందని అన్నారు. ఈ స్పూర్తితో ఎంతో మంది విద్యార్థులు తమ వ్యక్తిగత నైపుణ్యాలను బయట పెట్టే అవకాశాలు ఉంటున్నాయని అన్నారు. అనంతరం విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శాలువాతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత యుఎస్ ప్రకాషరావు, హెచ్ఎంలు కొండలరావు, కిషోర్‌బాబు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## మొండి బకాయిలు వసూలుకు స్పెషల్ డ్రైవ్

- మే 15 నుండి నాలుగు రోజులు
- బకాయిలు చెల్లించకపోతే బహిరంగ వేలం
- ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్



**కారేపల్లి మే 2 ప్రభాతవార్త :**

సింగరేణి మండలంలో దేవదాయ శాఖకు సంబంధించి భూములను సాగు చేస్తున్న కొందరు రైతులు కొన్ని సంవత్సరాలుగా కౌలు చెల్లించడం లేదని అట్టి మొండి బకాయిలకు సంబంధించి మే 15వ తేదీ నుండి నాలుగు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ తెలిపారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించి పలువురు రైతులు సాగు చేస్తున్న భూముల కౌలు చెల్లించకపోవడంతో దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాలచార్యులు అధ్యక్షతన బహిరంగ వేలం పాటలు నిర్వహించారు .అయితే పాటదారులు రాకపోవడంతో పది రోజులపాటు వాయిదా వేశారు ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ దేవాలయ భూములకు సంబంధించి సాగుదారులు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం కౌలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే కొందరు రైతులు బకాయిలు చెల్లించడం లేదన్నారు. అట్టివారికి పది రోజులు అవకాశమిస్తున్నామని ఈ లోపు కౌలు బకాయిలు చెల్లించకపోతే వారు సాగు చేస్తున్న భూములను బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు.పర్సా అనంతరామయ్య ధర్మ సంస్థ ఇల్లందు టౌన్ అనుబంధ దేవాలయముల శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఇల్లంద రామ లింగేశ్వర స్వామి దేవస్థానం గేటు కారేపల్లి యొక్క స్వామి వార్ల పట్టా భూములు ఉన్నాయన్నారు. సింగరేణి మండలం గేటు కారేపల్లి, మాదారం ఉసిరికాయలపల్లి గ్రామములో 20252026, 20262027 20272028 పంచాయతి కార్యాలయము వద్ద బహిరంగ వేలం ఉన్నట్టు తెలిపారు. ఈనెల ఆరవ తేదీన కోట మైసమ్మ దేవాలయం ఉసిరికాయలపల్లి గేట్ కారేపల్లి దుబ్బ తండ మేకల తండా గంగారం తండా గ్రామాలకు సంబంధించి దుబ్బ తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలంపాటలు నిర్వహిస్తారన్నారు. ఆసక్తి గల ప్రజలు 2000/ ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవచ్చు అన్నారు.ఈ వేలం పాట కమీషనరు, దేవాదాయ శాఖా హైదరాబాదు వారి ఆమోద ఉత్తర్వులకు లోబడి ఉంటుందన్నారుభూమి కౌలు వేలంలో పాల్గొనదలిచిన వారు రూ.2000/ ప్రదమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలయును హెచ్చు పాట దారి, ధరావత్తు సొమ్ము పోను మిగిలిన వారి దరావత్తు వేలంపాట ముగిసిన వెంటనే తిరిగి ఇవ్వబడుతుందన్నారు. పాటలో పాల్గొనువారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వాలన్నారు.సదరు వేలంలో హెచ్చు పాటాదారుడు దేవాదాయ శాఖా అధికారుల అనుమతి లేకుండా కౌలు భూమిలో ఎటువంటి త్రవ్వకాలు, చెట్లు నరకటం చేయకూడదని తెలిపారు.కౌలు కాలపరిమితి 3 సంవత్సరాలువరకు మాత్రమే అన్నారుదేవస్థానంకు సంస్థకు ఎటువంటి కౌలు బకాయిలు ఉన్నవారు, లావాదేవీలు ఉన్నవారు వేలంపాటలో పాల్గొనుటకు అనర్హులు.కౌలు కాలపరిమితి ముగిసిన వెంటనే ఎటువంటి నోటీసు లేకుండా కౌలు భూమిని దేవస్థానం స్వాధీనపరుచుకున్నట్లు భావింపబడును. కౌలు వేలం పాట నిలుపుదల చేయుటకు, వాయిదా వెయ్యుటకు పర్యవేక్షణ అధికారికి అధికారముఉందన్నారు.రెండవ సంవత్సరము ప్రారంభమునకు ముందుగ హెచ్చు పాటదారుడు కౌలు సోమ్ము చెల్లించి రసీదు పొందవలయును లేనిచో సదరు భూమిని తిరిగి పాట నిర్వహిస్తారు అన్నారు. .మిగిలిన షరతులు వేలంపాట సమయంలో తెలియజేయడం జరుగుతుందన్నారు. దేవాదాయ శాఖ చట్టంకులోబడి వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు పి సాయి లలిత్ శ్రీకాంత్ రెడ్డి జి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలుచేసేంత వరకు పోరాటాల ద్వారానే సాధించుకోవాలి

**తల్లాడ, మే 02, ప్రభాతవార్త**

మే డే స్ఫూర్తితో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేసేంత వరకు పోరాటాల ద్వారానే సాధించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో సిపిఎం జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యం చేసిన ఫలితంగా బీఆర్ఎస్ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, చల్ల నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, షేక్ నన్నేసాహెబ్, రాజబోయిన సైదులు, దెబ్బల సురేష్,




ఆదూరి జీవరత్నం, ఐలూరి రామిరెడ్డి, కట్టా దర్గయ్య, దూల జనార్ధన్, కోటిరెడ్డి, సూరంపల్లి గోపాల్రావు, సాయిని ప్రకాష్రావు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, కార్మికులు పాల్గొన్నారు.

## కనకదుర్గయ్య నివాళులర్పించిన ఎంపి



**తల్లాడ, మే 02, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పులి కనకదుర్గయ్య చిత్రపటానికి ఖమ్మం ఎంపి రఘురామిరెడ్డి, వరంగల్ జిల్లా ఎమ్మెల్యే విజయేందర్రెడ్డి, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నివాళులర్పించారు. ఇటీవల ఓ దిన పత్రిక జర్నలిస్ట్ అయిన పులి కృష్ణార్జున్రావు తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా వారు రామచంద్రాపురం వెళ్ళి చిత్రపటానికి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాయల రాము, రావుల గోపిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం



**తల్లాడ, మే 02, ప్రభాతవార్త**

తల్లాడ మండల బిజేపి అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ప్రధాని మోడి ఆధ్వర్యంలో కేంద్ర కేబినేట్ తీసుకున్న జన గణన, కుల గణన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదె కృష్ణారావు, నాయకులు తేజావత్ బాలాజి నాయక్, రాయల రమేష్, గొల్లమందల నరేష్, సాయి చందు, చల్లా నరేష్, చల్లా రాము, వేణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## చిన్న మునగాల ఆణిముత్యం జమలయ్యకు డాక్టరేట్..

- ఎంపికపై అభినందనలు వెల్లువ..

**కొణిజర్ల మే 02 ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కొనిజర్ల మండల పరిధిలోని చిన్న మునగాల గ్రామవాసి వ్యవసాయ కుటుంబానికి చెందిన ఆణిముత్యం సాతుపాటి జమలయ్య స్పెషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు.. గైడ్ ప్రొఫెసర్ కే మంజుల వాణి ఆధ్వర్యంలో డిపి లెర్నింగ్ మోడల్ ఫర్ క్రాఫ్ ఐడెంటిఫికేషన్ ఫర్ హైపర్ స్పెక్టార్ డేటా ద్వారా పంటలు గుర్తింపు పరిశోధనలకు గాను డాక్టరేట్ కు జమలయ్య ఎంపికయ్యారు.. జమలయ్య తల్లిదండ్రులు వెంకయ్య, స్వరాజ్యం లు వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు..వారు కష్టపడి చదివి ఉన్నతంగా తీర్చిదిద్దారు.. జమలయ్య ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు చిన్న మునగాల యుపిఎస్ లో,8 వ తరగతి పెద్ద మునగాల జడ్పీఎస్ఎస్ లో, 9, 10 తరగతులు వైరా లోని మధు విద్యాలయం, ఇంటర్ మధు జూనియర్ కళాశాలలో, ఇంజనీరింగ్ వజీర్ సుల్తాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో విద్యను అభ్యసించారు.. అంతేకాక జవహర్లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో స్పెషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం లో విద్యను పూర్తి చేశారు.. సాంకేతిక విద్య పట్ల ఎంతో మక్కువతో ముందుండే జమలయ్య డాక్టరేట్ పట్టా అందుకోవటం పట్ల చిన్న మునగాల గ్రామస్తులతోపాటు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు ప్రజాప్రతినిధులు విద్యాధికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## ఆపరేషన్ కగార్ను తక్షణమే నిలిపివేయాలి: కామేపల్లి సిపిఎం

- మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన

**కామేపల్లి, మే 2 ప్రభాతవార్త :**



ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని,ఛత్తీస్గఢ్ మావోయిస్టులను చర్చలకు కేంద్ర ప్రభుత్వం పిలవాలని కోరుతూ సిపిఎం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మద్దులపల్లిలో నిర సన కార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల నాయకులు బాదావత్ శ్రీనివా స్,అడపా ఉపేందర్, మేడా నాగేశ్వరరావు,సకినాల శ్రీనివాస్, మంగీలాల్, కుందూ రు వెంకటరెడ్డి,నర్సి రెడ్డి ,డివైఎఫ్ఐ మండల నాయకులు వరికొల్లు లక్ష్మీనారాయణ, రాజశేఖర్, చారి, అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపనలు చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

**పెనుబల్లి, మే 02, ప్రభాతవార్త:**

పెనుబల్లి మండలం, ముత్తగూడెం గ్రామంలో ఎంపీ నిధులు 9 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శుక్రవారం ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శంకుస్థాపన చేశారు. అనంతరం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సత్తుపల్లి మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండల, ముత్తగూడెం కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీ లో పబ్లిక్ టాయిలెట్స్‌కు శంకుస్థాపనలు చేసిన.. ఎంపీ, ఎమ్మెల్యే..

**సత్తుపల్లి మే 2 ప్రభాతవార్త :**

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 37 లక్షల ఎంపీ నిధులతో మంజూరైన పబ్లిక్ టాయిలెట్స్ ( జెంట్స్ లేడీస్ ) నిర్మాణం కు శుక్రవారం ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిసత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ జలగం వెంగళరావు చిత్రపటానికి ఎంపీ రఘురామిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి కల్లూరు ఏఎంసి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, జే వి ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ స్టాఫ్,సత్తుపల్లి మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, సత్తుపల్లి మండల పట్టణ అధ్యక్షులు శివ



వేణు గాదె చెన్నారావు చల్లగుల్ల నరసింహారావు పింగళి శామ్యూల్ కమల్ పాషా దొడ్డ శ్రీనివాసరావు ఇమ్మినేని ప్రసాదు మాజీ కౌన్సిలర్స్ పార్టీ కార్యకర్తలో నాయకులు హాజరైనవారిలో ఉన్నారు.

# మార్గమధ్యంలో నాయకులు, కార్యకర్తలతో కాసేపు ముచ్చటించిన ఎంపీ

**కల్లూరు, మే 02 ప్రభాతవార్త:**



ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి వెళుతూ మార్గమధ్యంలో కల్లూరు వద్ద పసుమర్తి చందర్ రావు ఆహ్వానం మేరకు కొద్దిసేపు చందర్ రావు బ్రిక్స్ ప్లాంట్ వద్ద ఆగి నాయకులు, కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ని శాలువాతో సత్కరించి పలు ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోత్సాహకంగా వెయ్యి రూ.1000 అందజేత

**కల్లూరు, మే 02 ప్రభాతవార:**



మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ కొండపల్లి శ్రీమన్నారాయణ ఉత్తీర్ణులు అయిన అందరిని అభినందిస్తూ ప్రతి ఒక్కరికి ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీల ఫార్మసీ ఆఫీసర్లతో డీఎంహెచ్‌వో సమావేశం



**కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:**

జిల్లాలో పనిచేస్తున్న అన్ని పీహెచ్‌సీల ఫార్మసీ ఆఫీసర్లతో డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ సమీక్షించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచుకోవాలని, అవసరం ఉన్న వారికి అందరికీ పంపిణీ చేయాలని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాలు అన్ని ఉండేటట్లు చూసుకోవాలని, ప్రతీ పీహెచ్‌సీ, ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఇంకుడు గుంతలు తవ్వించాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ తేజశ్రీ, డీప్యూటీ డెమో ఫైజ్ మొహిద్దీన్, సీహెచ్‌వో నాగభూషణం, వేణుమాధవ్, రాజేష్, అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.







# విలువలతో కూడిన విద్య నేర్పండి...

## - విశ్వశాంతి విద్యార్థులను అభినందించిన సీఐ

**సత్తుపల్లి మే 2 ప్రభాతవార్త:**



ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విశ్వశాంతి విద్యార్థులను సత్తుపల్లి సిఐ టి కిరణ్ శుక్రవారంఅభినందించారు. అత్యధిక మార్కులు సాధించిన వారిలో అర్షియా ( 569), గీతాశ్రీ (558), అపర్ణ(556), యోచిత (550) లను సీఐ కిరణ్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. విశ్వశాంతి లో జరిగిన అభినందన కార్యక్రమంలో సీఐ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూవిలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థుల కృషికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడైతే వారు భవిష్యత్తులో ఉన్నతంగా రాణిస్తారని పేర్కొన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కృషి , పట్టుదలతో శ్రమిస్తే ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవచ్చని సీఐ అన్నారు. కొద్దిమంది విద్యార్థులతో ఉన్నత ఫలితాలు సాధించడం అభినందనీయం అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూమొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 12 మంది 500 పైగా మార్కులు సాధించారని అన్నారు. 100 శాతం ఉత్తీర్ణతతో పాటు 67 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్లూరు మండల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్

**కల్లూరు, మే 02, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన సమావేశంలో కల్లూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఇందోజు రమేష్, సెక్రటరీ కిన్నెర ఆనందరావు, ట్రెజరర్ దారా శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రాయల మురళీధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీని దుశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ సేవా దృక్పథంతో అనేక కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు సూచించారు. లయన్స్ క్లబ్ సేవలు సేవా దృక్పథంతో కొనసాగుతాయని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల అచ్యుతరావు, గులివెందుల అప్పలనాయుడు, గుర్రం చిన్న శీను, అనుమోలు వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు, అనుమోలు. మురళి, అనుమోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## -నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

**నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్తః**

రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గత అర్ధరాత్రి కురిసిన వర్షానికి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఆరబోసిన ధాన్యం కొంత మేర తడిచిపోయింది. దీంతో వర్షానికి తడిచిపోయిన ధాన్యంను శుక్రవారం ఆయన పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. రైతులు ఎటువంటి అపోహలు చెందవద్దని ఆయన చెప్పారు. రైస్ మిల్లుల్లో ఖాళీ లేకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యంను తరలించడంలో కొంత జాప్యం జరిగిందని ఆయన అన్నారు. ధాన్యం రైతులు పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళడంతో సంభందిత ఉన్నతాధికారులతో మాట్లాడి ధాన్యంను మిల్లులకు తరలించేందుకు ఏర్పాటు చేసారని ఆయన చెప్పారు.



రెండు, మూడు రోజులలో రైతుల నుంచి కాంటాలు వేసి కొనుగోలు చేసిన ధాన్యం మొత్తంను మిల్లులకు రవాణా చేయనున్నారని ఆయన చెప్పారు. రైతులు ఎవ్వరు అధైర్యపడవద్దని ఆయన చెప్పారు. తడిచిన ధాన్యంను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, నల్లాని మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం

## - కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం
## - నిండా మునిగిన రైతన్న
## - తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సిపియం, తెలంగాణ రైతు సంఘం నాయకులు

**నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి మండలం లో గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి కల్లాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం రాశులు, మిర్చి, మొక్కజొన్నలు పూర్తిగా తడిసిపోయాయి. ఆరుగాలం కష్టపడి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి పంటలు సాగు చేసిన రైతులు అమ్ముకునే సమయంలో అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం వల్ల అకాల వర్షానికి తమ పంటలు పూర్తిగా తడిచి ముద్దయ్యాయని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి 20 నుండి 25 రోజులు పైగా గడుస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సకాలంలో కాంటాలు వేయకపోవడం వల్లే ధాన్యం తడిచిపోయాయని రైతులు వాపోయారు. అసలే అధిక పెట్టుబడులు, తగ్గిన దిగుబడులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకుల నిర్లక్ష్యం వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన నాటి నుండి వాతావరణంలో వస్తున్న మార్పులతో ప్రతిరోజు రాత్రింబవళ్లు పంటలను కంటికి రెప్పలా రక్షించుకునేందుకు తిప్పలు పడుతున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన పట్టాలు సరిపడ అందుబాటులో లేక పోవడంతో అర్ధరాత్రి వచ్చిన అకాల వర్షానికి ఆరబోసిన ధాన్యాన్ని రాశులు చేసి పట్టాలు కప్పేందుకు అవకాశం లేకపోవడంతో పండించిన పంట నిలువునా తడిచిపోయి నిండా మునిగిపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు. కాంటాలు వేసిన బస్తాలను సైతం సకాలంలో మిల్లులకు సరఫరా చేయకపోవడంతో అవి కూడా తడిసి పోయాయన్నారు. కొనుగోలు కేంద్రానికి తరలించిన తమ ధాన్యాన్ని సకాలంలో కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సంబంధిత నిర్వాహకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్లే ప్రతి ఏటా తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షానికి కల్లాల్లో రైతులు



ఆరబోసి తడిసిన ధాన్యం, మొక్కజొన్న, మిర్చి పంటలను సిపియం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడువర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్షయం, అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకుల అలసత్వం వల్ల ప్రతి ఏటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పంటల సాగులో ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోయినా భూమినే నమ్ముకున్న రైతన్న దేశానికి అన్నం పెట్టేందుకు అవస్థలు పడుతున్న రైతన్న ఆశయాన్ని లక్ష్యాన్ని ప్రభుత్వాలు అధికారులు గుర్తించకపోవడం దారుణమన్నారు. వ్యవసాయం పై రైతన్నకున్న మక్కువతో మొక్కవోని ధైర్యంతో పంటల సాగుకు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు పండించిన ఒకవైపు ప్రభుత్వం మరోవైపు ప్రకృతి వారి ఓపికను నిత్యం పరీక్షిస్తూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎటువంటి తరుగు లేకుండా నేరుగా కొనుగోలు చేయాలని, కాంటాలు వేసిన బస్తాలను సకాలంలో మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన వారిలో సిపియం మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, ఇంటూరి అశోక్, రాసాల నవీన్, బెల్లం లక్ష్మి, నున్నా మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కూసుమంచి, మే 2 (ప్రభాతవార్త) :**

మండలితండా ఏజీఎల్ (అగ్రికల్చర్) 11కేవీ ఫీడర్ లైన్లకింద చెట్ల నరికివేత కారణంగా నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ బీ తావుర్యా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంగలితండా సబ్ స్టేషన్ పరిధిలోని మంగలితండా, భగత్ వీడు, బికారితండా, మద్దివారిగూడెం గ్రామాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ అంతరాయం ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.




# పదోతరగతి విద్యార్థులకు అభినందనలు

## - కూసుమంచి ఉన్నత పాఠశాలలో సంబురాలు

**కూసుమంచి, మే 2 (ప్రభాతవార్త) :**




ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో వీరస్వామి, ఉపాధ్యాయులు అభినందనలు తెలపారు. శుక్రవారం పాఠశాలలో పదోతరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. పాఠశాలలో మొత్తం 132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 117 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణత 89శాతం నమోదైందన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో సత్యనిస్సి 547, ద్వితీయ స్థానంలో దిపాన్విత 544 నిలవడం సంతోషంగా ఉందన్నారు. రెండు స్థానాలు కూసుమంచి ఉన్నత పాఠశాల సాధించిందన్నారు. తన్వి, సుహన, ప్రియాంకలు 500 పైగా మార్కులు సాధించారన్నారు. ఉన్నతమైన ఫలితాలు రావడంలో ఉపాధ్యాయ బృందం కృషి, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సహకారం మరవలేనిదన్నారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం మంచి కోర్సులను ఎంపిక చేసుకొని ముందుకు సాగాలన్నారు. సూచనలు, సలహాల కోసం ఎప్పుడైన పాఠశాలకు రావచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మాజీ ప్రజాప్రతినిధులు మదాసు ఉపేందర్, చెన్నా మోహన్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాబురావు, నాగరాజు, శ్రీనివాసరావు, జుబేదా, అనురాధ, అనిత, రిటైర్డు ఉపాధ్యాయులు వాచేపల్లి గురువారెడ్డి, సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఎస్ కే జాఫర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ ఇచ్చి పర్మినెంట్ చేయాలి

## - కామేపల్లి ఈజీఎస్ ఆఫీసు ఎదుట ఉద్యోగుల నిరసన

**కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:**

ఎంతో కాలంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు,సిబ్బందికి వెంటనే పే స్కేల్ ఇచ్చి పర్మినెంట్ చే యాలని కోరుతూ శుక్రవారం కామేపల్లి ఈజిఎస్ కార్యాల యం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత నాలుగు నెలల నుండి జీతాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అయిన ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమను గుర్తించి ప్రభుత్వం వెంటనే పే స్కేల్ ఇచ్చి పర్మనెంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు బావ్ సింగ్, భాస్క ర్, సుప్రియ, కుమార్, కంప్యూ టర్ ఆపరేటర్ లు శ్రీనివాస్, శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు సపవట్ కోటేశ్వరరావు , అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి కోసం కలిసి పని చేయండి

**-కష్టపడి పని చేసిన వారికే కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు**

**-ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**-నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలోఎంపీ ఎమ్మెల్యే**

**సత్తుపల్లి, మే 2, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు మెచ్చే విధంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని చేసే అభివృద్ధి కార్యక్రమాలను పార్టీలోని సీనియర్లు జూనియర్లు అందరూ కలిసిమెలిసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకుల సమావేశం పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రఘురాం రెడ్డి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద పై విధంగా కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయం నుంచి పార్టీ కష్టకాలంలో సైతం పార్టీ కోసం అహర్నిశ లు పనిచేసిన సీనియర్ నాయకులను పార్టీలో కొత్తగా వచ్చిన వారు అందరూ కలిసిమెలిసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అందుకు పార్టీ కోసం కష్టపడ్డ వారిని పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తించి రానున్న ఎన్నికల్లో వారికే అవకాశం కల్పించడం జరుగుతుందని వారు వివరించారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి అప్పులు పాలు చేసినప్పటికే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చేస్తున్నారని ఈ పథకాలన్నీ గ్రామాల్లోని ప్రజలకు వివరించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఎంపీ రఘురాం రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు లు కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించే విధంగా ఇప్పటి నుండే అందరూ ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఖమ్మం జిల్లాపార్లమెంటు స్థాయి



ఇన్చార్జి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి బత్తిని శ్రీనివాస్ లు నాయకులను కార్యకర్తలను కోరారు. గ్రామాల్లో అభివృద్ధి అంటూ జరుగుతుందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యం అని ఈ సందర్భంగా వారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. సమావేశం ప్రారంభం ముందుగా పహాల్గాం తీవ్రవాదులు దాడిలో మృతి చెందిన వారికి మోనం పాటించారు. అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ కోఆర్డినేటర్ అనిల్ ఎస్సీ సెల్ బిసి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య పుచ్చకాయల వీరభద్రం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ , సత్తుపల్లి కల్లూరు ఏఎంసి అధ్యక్షులు దోమ ఆనంద్ బాబు భాగం నీరజచౌదరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వనాథ్ ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు పింగళి శామ్యూల్ కమలపాషా దొడ్డ శ్రీనివాస్ ఇమ్మినేని ప్రసాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# కాలే కడుపుతో .. కూలే గూడులో ఉంటూ ...

**-దుమ్ముగూడెం మండలంలో ఎస్ఎస్సీ టాపర్‌గా నిలిచిన శ్రావ్య**

**-విద్య పట్ల మక్కువతో పేదరికాన్ని జయించింది..**

**-చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన మొక్కవోని దీక్షతో విద్యపై దృష్టి**

**-విద్యలో రాణించే సత్తా ఉన్నా... ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పసితనంలోనే తండ్రిని కోల్పోయి .. తండ్రి ప్రేమకు దూరమై .. తల్లి పడుతున్న కష్టాలను కళ్లారా చూస్తూ మొక్కవోని దీక్షతో విద్యపై మక్కువతో పట్టుదలగా విద్యబుద్దులు నేర్చుకుని ఎస్ఎస్సీ పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన ఆ పేదింటి విద్యార్థిని ఎంతో మంది విద్యార్థులను ఆదర్శనీయంగా నిలిచింది. వివరాలలోకి వెళితే ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎస్ఎస్సీ పరీక్ష ఫలితాలలో దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మండల పరిధిలోని బైరాగులపాడు గ్రామానికి చెందిన యానబోయిన శ్రావ్య, తెలుగుమీడియంలో అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. బైరాగులపాడు గ్రామానికి చెందిన యానబోయిన సత్యనారాయణ, అనిత దంపతులకు మొదటి సంతానమైన శ్రావ్య తన చిన్ననాటి పసితనంలోనే నాలుగు సంవత్సరాల వయస్సులో తండ్రి సత్యనారాయణను కోల్పోయింది. చిన్నతనంలోనే తండ్రి ప్రేమకు దూరమైన శ్రావ్య తల్లి పడుతున్న కష్టాలను కళ్ళారా చూసింది. తన తల్లి కూలి పనులు చేసుకుంటూ తనను చదివిస్తుందని దృష్టిలో పెట్టుకుని పట్టుదలతో విద్యపై మక్కువతో ఈ ఘనతను సాధించింది. 1వ తరగతి నుంచి 5 వరకు ఎంపీపీఎస్ బైరాగులపాడు పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి అనంతరం 6వ తరగతి చదువుకొనుటకు తన గ్రామం నుంచి సుమారు 10 -12 కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సాపురం హై స్కూల్‌లో చేరింది. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు హై స్కూల్‌లో చదువుతూ మంచి ప్రతిభ గల విద్యార్థినిగా ఉపాధ్యాయులు, తోటి విద్యార్థుల అభినందనలు అందుకుంది. ఇటీవల ప్రకటించిన ఎస్ఎస్సీ పరీక్ష ఫలితాలలో తెలుగు మీడియంలోని 526 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు సిబ్బంది శ్రావ్యను అభినందించారు.

**-తల్లి పడుతున్న కష్టాలు తీరుస్తా ...**

చిన్ననాటి నుంచి తండ్రిని కోల్పోయిన నాకు తల్లి పడుతున్న కష్టాలను, బాధలను కళ్ళారా చూశానని, ఆస్తిపాస్తులు సరైన ఇళ్ళు కూడా లేని స్థితిలో తన చదువు కోసం తల్లి పడుతున్న తపనను అర్థం చేసుకున్నానని కష్టపడి ఉన్నత చదువులు చదివి తన కాళ్ళను తాను నిలబడి తల్లి పడుతున్న బాధలకు విముక్తి కలిగిస్తానని ప్రభాతవార్తకు తెలిపింది.

-కూలేందుకు సిద్ధంగా గూడులోనే ఉంటూ ...

కటిక పేదరికంలో నివసిస్తూ ఉండడానికి సరైన ఇళ్ళు కూడా లేని పరిస్థితుల్లో తల్లికి కూలికి వెళ్తే కాని పొట్ట గడవని పరిస్థితుల్లో విద్యార్థిని శ్రావ్య విద్యపట్ల మక్కువతో చదువుకుంటూ పట్టు సాధించింది. తన చదువుకు పేదరికం అడ్డు ఉన్నా మొక్కవోని దీక్షతో తనకున్న వనరులను ఉపయోగించుకుని విద్యపై దృష్టి సారించి ఈ ఘనతను సాధించింది. గట్టి గాలి దుమారం వస్తే కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న గుడిసెలో శ్రావ్య కుటుంబసభ్యులు నివసిస్తుంది. కటిక పేదరికంలో ఉంటూ మొక్కవోని దీక్షతో ఆమె సాధించిన ఈ ఘనతను చూసి శ్రావ్యను అభినందించక తప్పదు. తాను చదువుకునేందుకు తండ్రిని కోల్పోయి చిన్న తనం నుంచి మనోధైర్యాన్ని ఇచ్చిన కుటుంబసభ్యులైన తాతయ్య, నాన్నమ్మ, బాబాయి, పిన్ని సహకారం మరువలేనిదని ఆమె ప్రభాతవార్తకు తెలిపింది. ఎస్ఎస్సీ పరీక్ష ఫలితాలలో దుమ్ముగూడెం మండల టాపర్‌గా నిలిచేందుకు అన్ని విధాల ప్రోత్సహించిన నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావుకు, తోటి



ఉపాధ్యాయులకు శ్రావ్య ప్రత్యేక అభినందనలు తెలిపింది.

**-శ్రావ్య పైచదువులకు సహకరించండి**

ఎంతో పేదరికంలో ఉండి ఎస్ఎస్సీ పరీక్ష పరీక్షల్లో దుమ్ముగూడెం మండలంలోనే టాపర్‌గా నిలిచిన యానబోయిన శ్రావ్యను హృదయం గల దాతలు ఆర్థికంగా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక పేదింటి విద్యార్థిని పై చదువులకు వెళ్ళేందుకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా దాతలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి సరస్వతి పుత్రికలను దాతలు ప్రోత్సహించి ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శ్రావ్య సెల్ నెంబర్ :9963650991.

